శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచముముద్రణము: వెల రూ 4–0–0.
(ప్యాకింగు, పోస్టేజి రూ 0–9–0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7. తంబు శెట్టి వీధి – టి. టి. మదరాసు.

ఆంధ్రపత్రిక

GROWS LOVELY HAIR!
PRESIDENT VEGETABLE HAIR OIL
RATHOD TRADING CO. SONGARPET, MADRAS

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 154 SATURDAY 4th SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కరెన్సీనోట్ల విలువ తగ్గించుట జరుగదు

అధినివేశ పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ప్రకటన

అట్టి ఉద్దేశమే లేదు కనుక భయపడవలదని ప్రజకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: "ప్రభుత్వము నూరు రూపాయల నోట్ల చలామణిని రద్దుచేయదు. ఏ ఇతర కరెన్సీనోట్ల విలువను ఏమాత్రము తగ్గించే ఉద్దేశములేదు. బ్యాంకులందు దాచుకొన్న మొత్తములను బిగపట్టుటకు కూడ తలంచుట లేదు." అని భారత ప్రధాని పండిత నెహ్రూగారు నేడు అధినివేశ శాసనసభలో తెలియజెప్పిరి.

ప్రభుత్వ పక్షమున తాను తెలియజేసిన ఈ ప్రకటన దేశములో వ్యాపించియున్న ఈ విపరీత వదంతులను శమింప జేయుటకు ఉపకరించునని, ప్రజలకు ధైర్యము కలుగజేయునని ఆశించుచున్నామనిరి. "అధిక చలామణీ నిరోధమునకు ప్రభుత్వము తీసికొనదలచిన చర్యల విషయమున ఊహలు బయలుదేరి అనేక అసందర్భ సంఘటనలకు దారి తీసినది. అనేక చోట్ల నూరు రూపాయల నోట్లను చిన్ననోట్లలోనికి మార్చుకొనుటకు ప్రజలు బ్యాంకులపైకి ఎగబడిరి. వేలం నెరిగా బంగారమును కొనుట జరగెను దానితో బంగారము విలువ అమాంతము పెరిగి పోయినది. చలామణి నిరోధమునకు ప్రభుత్వము ఏదో విపరీత చర్య తీసికొనబోతున్నదనువదంతే దీనికి కారణము. ప్రభుత్వమునకు వివిధ వర్గములవారు చేసిన సూచనలలో ఇలాంటి అస్పష్ట సూచన రాకపోలేదు. అయితే నూరు రూపాయిల నోట్లను రద్దుచేయుటగాని, ఏనోట్ల విలువను రద్దుచేయుటగాని ప్రభుత్వము తలపెట్టలేదు. అధిక చలామణి నిరోధమునకు తీసికొనదలచిన చర్యలను నిర్ణయించుటకు ప్రభుత్వమునకు ఇంకా కొంత వ్యవధి కావలసియున్నది. అయితే, కరెన్సీనోట్ల విలువను తగ్గించునూచనల వేటినీ ప్రభుత్వము పరిగణించరని తక్షణము తెలియచేయుటకు సంకోచించను. నూరు రూపాయిల నోట్లను రద్దుచేయరనీ, వాటి విలువను తగ్గించరనీ, బ్యాంకులలోని నిలువలనుగానీ, వాటిలో కొంత భాగమునుగాని ప్రభుత్వము బిగపట్టదని విస్పష్టముగా తెలియబరచుచున్నాను. ప్రజలు నిరాధార వదంతులనువిని భయపడుట విచారకరమైన విషయము. కాబట్టి ఈ సందర్భములో భయపడనవసరములేదని ప్రజలకు తక్షణము తెలియజేయుట అవసరము. నా యీ ప్రకటనవల్ల ప్రజలలో ధైర్యము కలుగునని నమ్ముచున్నాను. ఈ ప్రకటనకు సాధ్యమైనంత ప్రచారము ఇవ్వబడునని, ప్రజలలో విశ్వాసమును కలుగజేయుటకు, సభ్యులు, ప్రజలు సహకరించెదరని నమ్ముచున్నాను" అని ప్రధాని చెప్పెను.

ప్రభుత్వమునకు ఇంకా కొంత వ్యవధి కావలసియున్నది. అయితే, కరెన్సీనోట్ల విలువను తగ్గించునూచనల వేటినీ ప్రభుత్వము పరిగణించరని తక్షణము తెలియచేయుటకు సంకోచించను. నూరు రూపాయిల నోట్లను రద్దుచేయరనీ, వాటి విలువను తగ్గించరనీ, బ్యాంకులలోని నిలువలనుగానీ, వాటిలో కొంత భాగమునుగాని ప్రభుత్వము బిగపట్టదని విస్పష్టముగా తెలియబరచుచున్నాను. ప్రజలు నిరాధార వదంతులనువిని భయపడుట విచారకరమైన విషయము. కాబట్టి ఈ సందర్భములో భయపడనవసరములేదని ప్రజలకు తక్షణము తెలియజేయుట అవసరము. నా యీ ప్రకటనవల్ల ప్రజలలో ధైర్యము కలుగునని నమ్ముచున్నాను. ఈ ప్రకటనకు సాధ్యమైనంత ప్రచారము ఇవ్వబడునని, ప్రజలలో విశ్వాసమును కలుగజేయుటకు, సభ్యులు, ప్రజలు సహకరించెదరని నమ్ముచున్నాను" అని ప్రధాని చెప్పెను.

జరూసలెంలో శాశ్వత యుద్ధవిరమణకు అరబ్ యూదుపక్షాలసమ్మతి

పాలస్తీనాలో శాంతిస్థాపనావకాశం ఎక్కువైనదని మధ్యవర్తి కౌంట్ బెర్నాడోట్ ఆశాభావం

అమ్మాన్, సెప్టెంబరు 2: ఐక్యరాజ్య ప్రతినిధుల మధ్యవర్తిత్వం ఫలించి జెరూసలెమ్‌లో శాశ్వత యుద్ధవిరమణకు అరబ్ యూదువర్గములు అంగీకరించినవని నేటిరాత్రి ఇక్కడ అధికారరీత్యా ప్రకటింపబడినది. జెరూసలెంలో శాంతి ప్రాంతము నెక్కువ చేసే విషయమై ఈ ప్రతినిధులు రేపు చర్చించెదరు.

బెర్నాడోట్ ప్రకటన

లండను, సెప్టెంబరు 2: జెరూసలెం పరిస్థితి ఇతర ప్రాంతాలలో కంటే ఎక్కువ ప్రమాద భరితంగా ఉన్నా పాలస్తీనాలో మొత్తమ్మీద శాంతి సూచనలు కోద్దిగా, అంటే, నూటికి 2 పాళ్లు ఎక్కువైనట్లనని మధ్యవర్తి బెర్నాడోట్ నేడు పారిస్ నుండి రోడ్సు దీవికి పయనమగుచు ప్రకటించెను.

పాలస్తీనాపై తాను తయారు చేసిన నివేదిక ఐక్యరాజ్యపారిస్ సమావేశములో సెప్టెంబరు 21న తర్వాత సిద్ధంగా ఉండునని కౌంట్ బెర్నాడోట్ అన్నాడు.

"మధ్యవర్తిత్వమునకు నేను మొదట పూనుకొన్నప్పుడు నాకు నూటికి ఒక పాలు మాత్రమే ఆశాజ్యోతి కన్పించినది. నప్పుడది 2 రెట్లు పెరిగినది. నాతో సంబంధంలేకుండా యూదు అరబ్ వర్గములు తమంతే తాము సంప్రదింపులకు దిగితే, నేను ప్రపంచంలో కల్లా ధన్యుణ్ణి అవుతాను." అని కూడ బెర్నాడోట్ అన్నాడు.

కొద్దిరోజుల్లో కైరోలో అరబ్ లీగ్ సమావేశమై, ఐక్యరాజ్య సర్వసమావేశంలో తామనుసరింపవలసిన వైఖరిని నిర్ణయించునని, పాలస్తీనాలో యూదు ప్రభుత్వం ఉండుటకు అరబ్‌లు సహింపరని, లీగ్ కార్యదర్శి అజ్జాంపాషా నేడు ఉద్ఘాటించెను.

ఐక్యరాజ్య పరిశీలకులుగా మరి 31మంది బెల్జియన్లు నేడు జెరూసలెం చేరుకున్నారు. జెరూసలెం దక్షిణభాగమును తటస్థ ప్రాంతంగా చేయుటలో వీరు పాల్గొందురు.

ఉత్తర పాలస్తీనాలో తిరిగి తీవ్రపోరాటం

డమస్కసు, సెప్టెంబరు 3: పాలస్తీనాలోని యూదులు అరబ్బులు కూడా త్రోయరూపు లేములో యుద్ధమును విరమించుటకు ఒప్పుకొన్నారని ట్రాన్సుజోర్డాను ముఖ్యపట్టణమైన అమ్మాను నగరమునుండి వార్తలందినవి. కొలదిగంటలలోనే సిరియాలోని సైనికశాఖా కార్యాలయమువారు ఉత్తర పాలస్తీనా రంగములో పోరాటం విజృంభించినదని ప్రకటించిరి.

ఈ పోరాటంలో యూదుల సేనలకు చాలా నష్టము కలిగినది లెబెనాను సరిహద్దు ప్రాంతములో అరబ్బుల సేనలకు సహాయముగా వచ్చెడి యితర అరబ్బీ రాజ్యాలసేనలు రాకుండా రైలుమార్గములను ధ్వంసంచేయుటకై యూదుసేనలు ముందుకు త్రోసికొనివచ్చెను. ఈ యూదీయ పటాలములను వెనుకకు తరిమివేయుటకై అరబ్బులసేనలు దండెత్తివచ్చెను. అరబ్బీ సేనలను తరిమివేయుటకై యూదులసేనలు తీవ్రంగా పోరాడెను. కాని యీ పోరాటంలో యూదీయ సైన్యములు చాలా నష్టపడెను.

యెరూషలేములో యుద్ధవిరామమునకు ఉభయపక్షములు అంగీకరించెను. ఈ ఒడంబడిక నిన్న మధ్యాహ్నము నుండియు అమలులోనికి వచ్చినది. యెరూషలేము నగరమునకు దక్షిణముగా రెడ్‌క్రాస్ సంఘమువారికి సంబంధించిన తటస్థప్రాంతము యొక్క విస్తీర్ణమును హెచ్చించు విషయమై చర్చించుటకు నేడు మరొక సమావేశము జరుగనున్నది.

కాశ్మీర్ హైదరాబాద్‌లపై త్వరలో ప్రభుత్వప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: భారత శాసనసభ ప్రస్తుత సమావేశము ముగిసేలోపున కాశ్మీర్ హైదరాబాద్ సమస్యలపై తొలి ప్రకటనచేయ ఆశించుచున్నానని పండిత నెహ్రూ కామత్‌గా రడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిరి. అయితే ఆశించినంత సమగ్రముగా నుండకపోవచ్చుననిరి. "కాశ్మీర్ విషయంలో మధ్యవర్తి సంఘంతో సున్నితమైన రాయబారములు జరుపుచున్నందువల్ల ప్రస్తుతం విషయం గట్టిగా చెప్పుటకు వీలులేని పరిస్థితిలో నున్నాము. వాస్తవానికి కొన్ని అంశములను బహిర్గతము చేయవచ్చునా అని మేము అనిగితిమి. కాని వారు వద్దని కోరిరి. వారి కోరికను త్రోసిపుచ్చుట భావ్యము కాదు. అయినప్పటికి ఒక ప్రకటన చేయగలను." అని పండిత నెహ్రూ తెలిపెను.

భారత పార్లమెంటులో రెండు రోజులవరకు ప్రశ్నోత్తరముల విరమణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: అధికారకార్యక్రమమునకు యెక్కువ కాలము వినియోగించి, కార్యక్రమపట్టిక యందలి అంశములను సమావేశము అంతముకాక పూర్వమే పూర్తిచేయుటకుగాను రేపు, ఎల్లుండిప్రశ్నోత్తరములు విరిరమింపవలెనని భారత పార్లమెంటులో నేడు స్పీకరు ప్రకటించెను. రేపు అనధికార కార్యక్రమమునకై ప్రత్యేకింపబడియున్నది. ఐనప్పటికి సా॥ నాల్గు గంటలకు సభవారు యింకను మిగిలియున్న అధికార కార్యక్రమమును చర్చించెదరని, సభ మామూలుమాదిరిగా 5 గంటలకు సమాప్తమైనను, తిరిగి 5–30 కు సమావేశమై ఒక గంటకాలము చర్చలు జరుపునని చెప్పిరి. (అ. ప్రె.)

ఆంధ్ర - ఉత్కళ సరిహద్దుసమస్య

హరికృష్ణ మెహతాబ్ ప్రభృతుల దీర్ఘ చర్చ

కటకం, సెప్టెంబరు 2: భాషా రాష్ట్ర విచారణ సంఘ సభ్యులు సెప్టెంబరు 4-వ తేదీన వాల్తేరుకు వస్తున్నారు.

ఒరిస్సా ప్రధాని హరికృష్ణ మెహతాబ్ గారు, రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇక్కడ స్వరాజ్య ఆశ్రమంలో గత రెండురోజులు సమావేశమై "ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే ఒరిస్సా రాష్ట్ర దక్షిణ సరిహద్దుప్రాంతాలపై తమకున్న హక్కుల విషయంలో తాము ఏవైపు ఇరిని అవలంబించవలసినదీ" చర్చించుచున్నారు.

భాషారాష్ట్ర విచారణసంఘం వారికి ఈ విషయంలో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించనానికిరూడా ఒరిస్సా నాయకులు నిన్న మొన్న జరిగిన చర్చలద్వారా నిర్ణయించుకున్నట్లు కూడా తెలుస్తున్నది. ఈ నివేదిక తయారవుతున్నది.

రాధానాథ్ రథ్ గారు వాల్తేరు వెళ్లి అక్కడ భాషారాష్ట్ర విచారణ సంఘ కార్యక్రమాన్ని గమనిస్తారు.

ఇండియా-దక్షిణాఫ్రికా వ్యాపారస్తంభన

ఇండియా చర్య సక్రమమేనని ప్రపంచవాణిజ్యసభ నిర్ణయం

జెనీవా, సెప్టెంబర్ 2: దక్షిణాఫ్రికాతో ఇండియా, పాకిస్థాన్‌లు వ్యాపారం జరపనిరాకరించటం సక్రమమేనని, జెనీవాలో జరుగుతున్న ప్రపంచవాణిజ్య సభ ఈ వేళ మూజువాణీగా అంగీకరించినది. సమావేశంలో పాల్గొంటున్న 22 దేశాలలోనూ 18దేశాలు ఈ వైఖరిని ప్రదర్శించినవి. ఇండియా పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు తటస్థంగా ఉన్నవి. దక్షిణరోడీషియా ప్రతినిధి సమావేశానికి హాజరు కాలేదు.

ఈ 22దేశాలు కిందటి సం॥ హవానాలో సమావేశమై పరస్పరంవాణిజ్య సౌకర్యాలను ఇచ్చుకుంటూ ఒడంబడికను చేసుకున్నవి, కాని ఈతడవ జెనీవా సమావేశంలో, ఈ ఒడంబడికలో మరొక అంశాన్ని చేరుస్తూ ఒక నిర్ణయాన్ని చేసినవి. దీని ననుసరించి హవానా ఒడంబడికపై సంతకంచేసిన వారిలో ఎవరయినా మిగిలినవారిలో ఎవరికయినా కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈ సౌకర్యాలను ఇవ్వక పోవచ్చునని, అంగీకరించడినది. ఇండియా పాకిస్థాన్‌లు దక్షిణాఫ్రికాతో వ్యాపారం చేయ నిరాకరించటం ఈ నిర్ణయాన్నిపట్టి సబబుగానే ఉండగలదు. అయితే ఈ అంశాన్ని రద్దుచేయకపోతే తాను అసలు ఒడంబడికనుంచే విరమించుకుంటానని

(4-వ పేజీ చూడుడు)

డచ్చివారి కుతంత్రాలు

ఇండొనీసియా ప్రధాని హట్టా హెచ్చరిక

బటేవియా, సెప్టెంబరు 2: "దేశంలో రాజకీయ వివాదాలు పెచ్చుపెరిగిపోతున్నందువల్ల విదేశాలలో ఇండొనీసియా రిపబ్లిక్ గౌరవ ప్రతిపత్తులు ధ్వంసమై పోతున్నవి," అని రిపబ్లికన్ ప్రధాని డా॥ మహమ్మద్ హట్టా రిపబ్లికన్ తాత్కాలిక పార్లమెంటు కార్యవర్గ సమావేశంలో నేడు ఉద్బోధించాడని అంటారా ఏజెన్సీ ప్రకటిస్తున్నది. డాక్టరు హట్టా దాదాపు గంటన్నరసేపు ఉపన్యసించాడు. రిపబ్లికన్ డెమొక్రాటిక్ పార్టీలు నాల్గింటిలో మూడుపక్షాలు ఇటీవల కమ్యూనిస్టు పార్టీతో సమైక్యమై పోవడాన్ని గురించి ప్రధాని హట్టా ఈ విధంగా వ్యాఖ్యానించాడు: "ఈ మార్పు ఫలితంగా లింగాజటీ, రెన్విల్లీ ఒడంబడికలను బలపరిచిన వారే ఒడంబడికలపట్ల బద్ధవిరోధులు కావడం జరిగింది... ఇండొనీసియా స్వాతంత్ర్య సమరం సాగిస్తున్న ఈ సమయంలో, దేశ ఆర్థికవ్యవస్థను సోషలిస్టు పంథాలో నిర్మించినప్పటికి, మన స్వాతంత్ర్యోద్యమానికి జాతీయదృక్పథాన్నే ప్రాతిపదికగా చేసుకోవడం అవసరం... ఏ విధమైన అరాజకం, దౌర్జన్యం, ప్రజాశాంతి భద్రతకు ముప్పు వాటిల్లినప్పటికి కఠినమైన విధానాలద్వారా వాటిని అణచివేయడమవుతుంది. ఇండొనీసియా రిపబ్లికన్ మంత్రివర్గాన్ని ఈ సమయంలో మార్చవలసిన అగత్యమేమీ లేదనే ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఈ అభిప్రాయాన్ని పార్లమెంటు కార్యవర్గ సభ్యులు బలపరచడం అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను. సాధారణ ఎన్నికలు జరిగేవరకూ ఈ మంత్రివర్గమే పనిచేస్తుంటుంది."

ఇండొనీసియావివాదపై డచ్చివారితో సాగుతున్న సంప్రతింపులనుగురించి ప్రధాని హట్టా ఇలా అన్నాడు: "ఐక్యరాజ్యసమితి సామరస్య సంఘంలోని ఆస్ట్రేలియన్ అమెరికన్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలకు రిపబ్లికన్ ప్రతినిధి వర్గం ఆమోదించింది. ఈ ప్రతిపాదనలలో ప్రధానమైన ప్రజాస్వామ్య ఆశయాలు వుండడమే ఇందుకు కారణం. అనేక ప్రతికూలాంశాలు కూడా ఇందులో వున్నప్పటికీ సామరస్య పూర్వకమైన రాయబారాలకు ఒక విధమైన ప్రాతిపదిక లభ్యంకాగలదనే ఆశతో వీటిని మనం అంగీకరించడం జరిగింది... డచ్చివారు కోరిన ప్రకారం తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వస్థాపనకు రిపబ్లికనులు సుముఖంగానే వున్నారు. ఐతే ఈ ఫెడరల్ ప్రభుత్వం జాతీయ భావోద్దీపితమై వుండాలి.

అధికచలామణిసమస్య పరిశీలించ 25 మందిసభ్యులతో ప్రత్యేక సంఘం

అధినివేశ శాసనసభ కాంగ్రెసుపక్ష నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: అధిక చలామణీ నిరోధంపై ప్రభుత్వమునకు సలహాలిచ్చిన వివిధ నివేదికలను క్షుణ్ణంగా అనుపానులు చర్చించి తమ నిశ్చితాభిప్రాయమును వచ్చే ఆదివారానికల్లా తెలియపరచవలసినదని భారత శాసనసభలోని కాంగ్రెసుపార్టీ నేడు 25 గురు సభ్యులతో ఒక కమిటీ నేర్పరచిరి. ఈ కమిటీ అభిప్రాయాన్ని, రేపు శాసనసభలోజరుగబోయే చర్చల సారాంశాన్ని జోడించి ప్రభుత్వము అంతిమ నిర్ణయమునకు త్వరలో రాగలదు. కనుక ప్రభుత్వనిర్ణయం, ఇదివర కనుకున్నట్టు రేపు కాక వారం పది రోజులలోగాని తేలకపోవచ్చు.

కాని, రేపటి చర్చలలో ప్రభుత్వ నిర్ణయం పూర్తి వివరాలతో కాకపోయినా, సూచన ప్రాయంగానైనా తెలియవచ్చునని ఆశించబడుచున్నది.

అసలు చిక్కు ఆర్థిక పరిస్థితులవలన వచ్చినది కాదనీ, ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం ఏ నిమిషంలోనైనా పరిదిద్దగలదనీ, కేవలం మైనిక చర్యలుగాకాక సిసలైన యుద్ధంగా పరిణమించిన కాశ్మీర్ సమస్య వలన దేశం ఎంత క్షోభ పొందుచున్నదో సరిగ్గా అందరూ అర్థం చేసుకో లేకపోవుట వల్లనే ఈ చిక్కు అంతా ఉత్పన్నమైనదనీ, కనుక ఈ ద్రవ్యోల్బణ సమస్యకు అనుబంధమై ఉన్న రాజకీయ సమస్య గూడ ప్రభుత్వ దృష్టిని తీవ్రంగా ఆకర్షించుచున్నదనీ తెలియుచున్నది.

నేటి రాత్రి ప్రభుత్వం ప్రకటించిన వివిధ నివేదికలు ఈ క్రింది విషయాలలో ఏక ముఖంగా ఉన్నట్లు ద్యోతకం అవుతున్నది. ఉత్పత్తి అధికం చేయుట; ముఖ్యమైన పదార్థములపై పంపిణీల సమతుల పరచుట; మద్య నిషేధమును కొంత ఆలస్యం చేయుట; ప్రభుత్వ వ్యయమును వీలైనంత తగ్గించుట; దిగుమతులపై కొంత ఆదరశాపమును చూపుట; రరెన్సీకి గల అదనపు కొనుగోలు శక్తిని నిర్మూలించుట.

పారిశ్రామిక సలహాసంఘం ఏర్పాటు చేయ ప్రభుత్వ నిశ్చయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: లోగడ ఏప్రిల్ 6 వ తేదీన భారతప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక వైఖరినను సరించి, పరిశ్రమల ఉత్పత్తి అధికంచేయుటకు, పరిశ్రమలకు సంబంధించిన వివిధ విషయముల పై ప్రభుత్వమునకు సలహాలనిచ్చుటకు కేంద్ర పరిశ్రమలశాఖా మంత్రి అధ్యక్షతక్రింద ఒక సలహాసంఘమును ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము నిశ్చయించినది. ఈ సలహాసంఘము పరిశ్రమల కేమే ముడి పదార్థములు కావలెనో ప్రభుత్వమునకు తెలియజేయును.

సలహాసంఘములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక, కార్మిక ప్రతినిధులు, ఉందురు. నీరుగాక భారతశాసనసభ సభ్యులు కొందరు, ప్రధాన సంస్థానములు, సంస్థాన యూనియన్ల ప్రతినిధులుకూడ సభ్యత్వ మివ్వబడుదురు.

6 ఔన్సులకు రేషన్ తగ్గింపు

మదరాసు శాసనసభలో ఎడ్జర్నమెంట్ ప్రతిపాదన

చెన్నపట్నం, సెప్టెంబరు 3: ప్రస్తుతం బియ్యం రేషనింగు అమల్లో ఉన్న ప్రాంతాలలో ఇవ్వబడుతున్న 8 ఔన్సులరేషన్ను 6 ఔన్సులకు తగ్గిస్తూ మద్రాసు ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

ఈ వార్తనుపట్టి ఈ విషయమును చర్చించుటకై ఈ వేళ మద్రాసు శాసనసభలో వి. రాఘవయ్యగారు (ఎం. ఎల్. ఎ.) ఒక అడ్జర్నమెంటు ప్రతిపాదన తీసుకొని వచ్చిరి. దీనిపై రేపు చర్చ జరుగుతుంది.

దక్షిణ సుమత్రాకు స్వపరిపాలన ఇవ్వడచ్చివారి నిర్ణయం

బటేవియా, సెప్టెం 2: 1947 ఆగస్టు మాసమునుండియు డచ్చివారి ఆక్రమణలో నుండినటువంటి దక్షిణ సుమాత్రా ప్రాంతమునకు స్వపరిపాలన ప్రతిపత్తినొసంగుటకు యీస్టు ఇండీసు డచ్చి ప్రభుత్వము నిశ్చయించినది.

ఈరాష్ట్రము దక్షిణ సుమాత్రా రాష్ట్రమనబడును. ఈ రాష్ట్రములో ప్రస్తుత ముళ్ళ ఉన్నటువంటి సలహాసంఘమే తాత్కాలిక పార్లమెంటుగా పనిచేయును.

ఇండొనీషియాకు రిపబ్లికుయొక్క రాజధానీ నగరమైన జోగ్జాకార్తాకు ఐక్యరాజ్య సమితి తాలూకు "సమాధాన కమిటీ"వచ్చినతోడనే ఇండొనీషియా యువక సంఘపు ముఖాలు కొన్ని డచ్చివారియెడల ప్రతికూల భావమును ప్రదర్శించుచు ఊరేగింపులు వగైరా జరిపిరి. ఇండొనీషియా రిపబ్లికు సంపూర్ణ సార్వాధికారములుగల రాజ్యముగా డచ్చివారు అంగీకరించుచు అట్టి షరతుమీదనే డచ్చివారు రిపబ్లికను ప్రభుత్వముతో రాయబారములు, సంప్రదింపులను జరపవలెనని కోరుచు చేయబడిన తీర్మానముయొక్క ప్రతిని, పైజెప్పిన సమాధాన కమిటీ చెయిర్మనుఅగు ఆస్ట్రేలియన్ ప్రతినిధి భాగవన్ క్రిఫ్‌లీ గారికి యువజనసంఘ రాయబారవర్గము సమర్పించెను. ఇండొనీషియా నుండి డచ్చివారు ఉపసంహరింపబడవలెనని కూడా ఆ తీర్మానములో కలదు.

మాస్కో వెళ్లు ఉద్దేశము చైనీస్ ప్రధానికి లేదు

నాన్‌కింగ్, సెప్టెంబరు 2: చైనా విదేశాంగమంత్రి డా॥ వాంగ్ షిహ్ చేగారు ప్యారిస్‌లో జరుగు ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీ సభకు చైనీస్ రాయబారవర్గ నాయకుడుగా బయలుదేరుచున్నాడు. ప్యారిస్ బయలుదేరు పూర్వము, లేదా ప్యారిసు సభానంతరము మాస్కో వెళ్లి ఉద్దేశ్యము చైనీస్ విదేశాంగమంత్రి కున్నదను వార్తలు నిజముకావని నేడు చైనీస్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధియొకడు చెప్పెను. డా॥ వాంగ్ బాంకాక్ డిల్లీల మీదుగావెళ్లి సయాం ప్రభుత్వాధికారులను, భారత ప్రభుత్వాధికారులను కలిసికొన గోరుచున్నాడని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చెప్పెను. చైనా విదేశాంగ మంత్రి డా॥ వాంగ్ యూరూపు సెప్టెంబరు 20 తేదీ చాయల అమెరికాకు బయలుదేరివెళ్లి అచ్చటజరుగు ప్రపంచబ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధిదళములకు హాజరగును. ఈయన ఈ సభలకు అధ్యక్షత వహించవచ్చునని తెలియుచున్నది.

చైనాలో పెద్దపెట్టున కమ్యూనిస్టు విజృంభణ

నాంకింగ్, సెప్టెంబరు 2: మధ్యచైనీస్, సభ్రిమ సాంటంగ్ రాష్ట్రాలలో ఏ క్షణమైనా పెద్దపెట్టున కమ్యూనిస్టు సేనల యుద్ధ విజృంభణ ప్రారంభం కావచ్చునని చైనాప్రభుత్వపక్షవార్తలు తెలియజేస్తున్నవి.

షెన్సీరాష్ట్రంలో దాదాపు లక్ష సంఖ్యాబలంగల మూడు కమ్యూనిస్టు సైనిక దళాలు సుప్రసిద్ధ సేనాని పెన్ టీహ్సీ నాయకత్వంక్రింద సమాయత్తమైఎల్లోరివర్ గన్ పర్వతాలలోని స్థానాలనుంచి ముందుకు చొచ్చుకురావడం ఇప్పటి కప్పుడే ప్రారంభించినవి. జనరల్ చెన్-ఇ అధ్వర్యాన ఇంకా ఐదు కమ్యూనిస్టు సైనిక దళాలు సాంటంగ్ రాష్ట్రంలో పునర్నిర్మితమై ఆయుధాలు ధరించినవి. గతే జూన్ నెలలో తూర్పు హోనాన్ రాష్ట్రంలో జరిగినంతటి ప్రధానమైన యుద్ధం ఇక్కడ సాంటంగ్‌లోనూ ఈసారి సాగవచ్చు. తూర్పు హోనాన్ యుద్ధంలో అపుడు ప్రభుత్వసేనలకే విజయం లభ్యమైంది.

మీపళ్లు ఎంత దృఢముగాను, సుందరముగాను యున్నప్పటికి, ఒక్కసారి ఇగుళ్లవ్యాధిని రానిచ్చారంటే వాటినంత మీరు పోగొట్టుకొన వలసివచ్చును. పళ్లకు ఎంత మంచి రక్షణనిస్తారో అంత రక్షణ ఇగుళ్లకివ్వండి. సోడియం రిసినోలియేట్‌తోగూడిన ఎస్. ఆర్. టూత్‌పేస్టును వాడండి. ఇగుళ్లను గట్టిపరచుటకు మరియు వాటిని ఆరోగ్యకర మైనదానుంచుటకు దంతవైద్యులు ఈ సోడియం రిసినోలియేట్‌ను వాడుతారు. ఎస్. ఆర్. టూత్‌పేస్ట్ పళ్లను తళతళమని మెఱుపుదంత శుభ్రపరిచేదిగాను, తెల్లగాను కూడ సుందరము.

మీ పిల్లలను కాపాడుకొని మీపళ్లను కాపాడుండి

గీత ఎస్.ఆర్. టూత్‌పేస్ట్

USR. 46-198-40 TL



పనిచేయుటకైన పరిస్థితులకు డన్‌లప్ ట్రక్కు, బస్సు టైర్లు ఎల్లు అని ఉంటాయో కొంచెము కనిపెట్టి చూడండి. అతిశయము మైన టీటీ పనినవచే, ఈ పరిశ్రమలో అని టీ కాలమునుండి ఉత్పత్తిదారులగా ఉంటూ ఉన్న ప్రత్యేక కారణంవల్ల డన్‌లప్ వారికి కలిగిన "అధికానుభవము" విలువకు బుజువు.

TRADE MARK

DK 317 TG



మద్రాసు స్టాకు లు:- ఎం పి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి, టి. జి. మద్రాసు.

బొంబాయి ప్రభుత్వ వస్త్రపంపిణీ విధానం

కంట్రోలుపోపులద్వారా అమ్మకం

బొంబాయి, సెప్టెంబరు 2: బొంబాయి ప్రభుత్వ సివిల్ సప్లయిస్ శాఖా మంత్రి దివాకరరావు ఎస్. దేశాయిగారు, పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించుచు, కేంద్రప్రభుత్వం యీ రాష్ట్రానికి ప్రత్యేకించిన వస్త్రకోటా నంతటిని కంట్రోలు షాపులద్వారా మనిషికింతఅని చెప్పి అమ్మించుటకు బొంబాయి ప్రభుత్వము నిర్ణయించినదనీ, చెప్పెను. దేశాయిగారు యిరవైను యిట్లుచెప్పెను.

"కేంద్ర ప్రభుత్వం కొత్త విధానం ద్వారా వస్త్రములకు టారిఫ్‌బోర్డు సూచనల ననుసరించి, సరసమైన ఉత్పత్తి ధరలను నిర్ణయించును. మిల్లులో ఉత్పత్తిచెయ్యబడిన అన్నిరకముల వస్త్రముమీద ధరలు ముద్రించబడును. ఈ ధరలను 20% నకు పెంచి చిల్లరధరలుగా నిర్ణయించగల అధికారం రాష్ట్ర ప్రభుత్వములకు ఉన్నది. ప్రస్తుతం వర్తకులవద్దనున్న వస్త్రమును వారు అక్టోబరు 31 వ తేదీవరకు ధారాళంగా అమ్ముకొనవచ్చును. ఆ తేదీ తర్వాత ధరలు ముద్రించకుండా వస్త్రము ను అమ్ముటను ప్రభుత్వం అంగీకరించదు. కేంద్రప్రభుత్వం ఉత్పత్తిని కంట్రోలుచేసి ఆ ఉత్పత్తిని అన్ని రాష్ట్రములకు సగ్గుబాటుచేయును. పట్టణ జాన్తాస్థ్యానికి సంవత్సరమునకు 24 గ.లు చొప్పున గ్రామీణునికి 18 గ.లు చొప్పున అగు మొత్తము వస్త్రమును రాష్ట్ర కోటాగా నిర్ణయించవలసిందిగా బొంబాయి ప్రభుత్వం కేంద్రప్రభుత్వమును కోరినది. అని దేశాయ్ చెప్పెను. సెక్రటరియేట్ కమీషనరు యిటీవల విడుదలచేసిన 40 వేల చెట్ల వస్త్రమును సరించి ప్రస్తావించుచు, మిల్లులోని నిల్వలను విడుదల చేయుటకుగాను నిర్ణయింపబడిన ప్రథమ కోటాయిది, అని దేశాయ్ చెప్పెను. వస్త్ర పంపిణీ విధానం అమలుపర్చ వెంటనే బొంబాయి ప్రభుత్వం యీకోటాను స్వాధీనంచేసుకొనును. దేశాయ్‌గారు యీ కింది పాయింట్లను చెప్పిరి. బొంబాయి, అహమ్మదాబాద్, షోలాపూరులలో టోకువర్తకులు నియమింపబడుదురు. రాష్ట్రకోటాకు నిర్ణయింపబడిన వస్త్రమును యీ కేంద్రములలోని మిల్లులనుండి కొనుగోలుచేసి దానిని నిల్వ ఉంచి. రాష్ట్ర సెక్రటరియేట్ కంట్రోలరు ఉత్తరువుల ననుసరించి ఆ నిల్వలను జిల్లాలవారీగా పంపకంచేయుట యీ టోకు వర్తకులపని. జిల్లాలలో ఒకే ఒక టోకువ్యాపార ఏజెన్సీ ఏర్పాటు చేయబడును. ఇందుకు సహకారసంస్థకు ప్రాముఖ్య మివ్వబడును. ఈ ఏజెన్సీ జిల్లా కోటాను కొనుగోలుచేసి, జిల్లా మాజిస్ట్రేటు జిల్లాలో ఏర్పాటుచేసిన కేంద్రములకు పంపకంచేయును. బొంబాయిలో 200 లకు మించకుండా చిల్లరదుకాణములు నిర్ణయింపబడును. జిల్లాలలో ప్రతి 15000 మంది ప్రజలకు ఒకషాపు నిర్ణయింపబడును. ఇందులో నమ్మకమైన సహకార సంఘములకు ప్రాముఖ్యమివ్వబడును. మంచి కవస్త్రమునకు, మధ్యరకపు వస్త్రమునకు ఉత్పత్తిధరమీద 12½% పెంచి చిల్లరధరగా నిర్ణయించబడును. వస్త్ర పంపిణీ నష్టకార్డులమీదగాని, కార్డులమీదగాని జరుగును. కేంద్రప్రభుత్వమువారు రాష్ట్రమునకు యింత అని ప్రత్యేకించినతర్వాత మనిషికి యింతరాష్ట్రప్రభుత్వము నిర్ణయించును. ఉత్తమరకపు వస్త్రమునకు ఉత్పత్తి ధరమీద 20% పెంచి చిల్లరధరగా నిర్ణయించబడును. ప్రభుత్వ కంట్రోలు ఉత్పత్తులను, టోకువర్తకులుగాని, చిల్లరవర్తకులుగాని అతిక్రమించేయడల కఠిన శిక్షకు పాత్రులగుదురు. అని దేశాయ్‌గారు పెచ్చరించెను. ప్రభుత్వం అంగీకరించిన వస్త్రములకు లైసెన్సు లివ్వబడును. ఇలు నుండి డిపాజిట్లు తీసుకొనబడును. రాష్ట్రం లోనూలుపంపిణీ సందర్భంలో యిటువంటి క్రమబద్ధికే అవలంబించబడును అని దేశాయ్‌గారు చెప్పిరి.

సంస్థానకాంగ్రెస్‌పై అబద్ధ ప్రచారం

ప్రాదేశికాచార్య ప్రకటన

చెన్నపురి, సెప్టెంబరు 1: "సమ్యక్ రాజ్యసమితి పారిస్ సమావేశంలో హైదరాబాద్ సమస్య చర్చకు వచ్చినప్పుడు, సంస్థాన కాంగ్రెస్ తరఫున ఒక ప్రతినిధివర్గమును పారిస్ పంపుటకు సంస్థాన కాంగ్రెస్ నిర్ణయించుకొన్నది" అని హైదరాబాద్‌లోని ఒక వార్తాసంస్థ ప్రచారంచేసిన విషయం పూర్తిగా నిరాధారమైనది. సంస్థాన కాంగ్రెస్ యిటువంటి నిర్ణయమేదీ చేయలేదు. ఇది కేవలం కొన్నివర్గముల స్వప్రయోజనం కొరకు కల్పింపబడెనని, సంబంధ పత్రికలు మాత్రమే ప్రకటించుట లవ స్పష్టముగా నున్నది. ప్రతినిధివర్గంలోని సభ్యులని చెప్పబడిన కొందరు పేరుకూడ కల్పితమే అని జె. కె. ప్రాదేశికాచార్యగారు ప్రకటన చేసిరి.

గాంధీహత్య కేసు విచారణ

మేజస్ట్రేట్ కిషన్ చంద్ సాక్ష్యం

ముద్దాయిల గుర్తింపు వివరాలు

ఢిల్లీ లాల్ ఖిల్లా, సెప్టెంబరు 2:— "ఈ వేళ గాంధీ హత్యకేసు విచారణ ప్రారంభమైనప్పుడు, మొదటి తరగతి ప్రత్యేక మేజస్ట్రేటు లాల్ కిషన్ చందు (న్యూఢిల్లీ) సాక్ష్యమిచ్చెను.

గత ఫిబ్రవరి 7, 28 తేదీలలో ఢిల్లీ సెంట్రల్ జైలులో, కొందరు సాక్షులచే ముద్దాయిలను గుర్తించేన్ కార్యక్రమమును పోలీసులు తన కిచ్చిరనీ, ఫిబ్రవరి 7 తేదీన జరిగిన గుర్తింపు విన్యాసములు ముద్దాయి నాగురాంగాజ్సే కొంటకే ప్రత్యేకంగా జరిగినవనీ ఆతడు చెప్పెను.

తాను సెంట్రల్ జైలులోనికి రాగానే ముద్దాయిని పిలిపించితిననీ, ముద్దాయితో సమానమగు వయస్సు, రూపము కలిగిన మరికొందరగు మాయాలు జైదీలను 9 మందినికూడ గాజ్సేతోపాటు నిల్చుండబెట్టి, పిదప సాక్షుల నొక్కొక్కరినే పిలిపించితిననీ, మొదటిసాక్షి మెరినాపహోటలు (ఢిల్లీ) లోని ఒక గుమాస్తా. పేరు రామచంద్ర అతడు గాజ్సేను గుర్తించి, దేశపాండే అనే పేరుగల అతడు, మరొక మనిషితో సహా మెరినాపహోటలులో బసచేసి 17 నుండి 20 వరకూ ఉన్నాడనీ తెలిపెను.

రామచంద్ర తరువాత మెరీనాపహోటలు మేనేజరు నీ. పాచెకో, చాకలి కాశీరాం సులోచనాదేవి, చోతూరాం, శూర్ జిత్ సింగ, మున్నగుసాక్షులు అందరూ గాజ్సేను గుర్తుపట్టిరి.

రెండవసర్తింపు విన్యాసము ఫిబ్రవరి 28 న జరిగినదని, ఆరోజున ఆప్టే, కర్కారే లిరువురూ మరొక 12 మందితో కలిసి నిల్చుండిరి. మెరీనాపహోటలు మేనేజరు నీ. పాచెకో ఆప్టేను గుర్తించలేకపోయెను కాని తిరువాల సాక్షి రామచంద్ర సరిగా గుర్తించెను. కాశీరాం మార్టిన్, శూర్ జిత్ సింగ, మరీన్ హోటలువాచాకలి రామ సింగ, చోతూరాం, ఠాకూర్ సింగ, సులోచనాదేవి (టాక్సీ డ్రైవరు నానక్ చందు భార్య) ఢిల్లీ రైలుస్టేషను చాకలిజన్నూ, మున్నగు సాక్షులంతా ఆప్టే కర్కారేలను గుర్తుపట్టిరి.

ఆయుధ పరచుకొని చేర అంగీకారమును భారత హోం శాఖా సంత్రివర్గము తనకు పంపినదనీ, దానిని తాను భద్రపరచి, తర్వాత పోలీసువారి కిచ్చివేసితిననికూడా సమన్సుపంపి అన్నాను.

గాజ్సే న్యాయవాది మిస్టర్ పీ. ఆప్టే న్యాయవాది మెంగ్లీ, లాలా కిషన్ చంద్‌ను క్రాస్ పరీక్షచేసిరి. తాను ఆరోగ్యస్థితిలో ఉన్నానని, 1948 లో ముద్దాయిలు వచ్చినవనీ, కాని యిప్పుడు గుర్తుగా నున్నానని కిషన్‌చంద్ చెప్పెను

సర్తింపు విన్యాస సందర్భములో ముద్దాయిలతోపాటు, బయటివారిని కాకయిరన స్థానీలనెందుకు నిల్చుండబెట్టితివని మిస్టర్ డాంగే లాలాకిషన్‌చందును క్రాస్ ప్రశ్న వేసెను.

ముద్దాయిలతో సమానమగు రూపములుకలిగిన బయటివారు లభ్యం కానందున స్థానీలనే ఏయత్నంలపి వచ్చినవనని కిషన్ చంద్ జవాబిచ్చెను.

ప్రశ్న: ఇట్లు, సాక్షులు మహారాష్ట్రులైనప్పటికీ, ఒక్క మహారాష్ట్రుడైన నా వారితోపాటు నిల్చుండబెట్టలేదేమ?

జవాబు: వారిని సరిగా రూపాన్ని బట్టి మహారాష్ట్రులుగా గుర్తించుటలేదు. సర్తింపువిన్యాసమయంలో గాజ్సే తలపై ఏమీ కట్టలేదనిన్నీ, ఒకచిన్న సడ్డీ తిక మాత్రమున్నదనీ సాక్షి అన్నాడు.

ప్రశ్న: న్యాయవాది దత్తునీ ప్రశ్నకు జవాబుగా, గాజ్సే తలపైన ఉన్న సడ్డీ మరాఠీ సడ్డీలనే మరి యిద్దరు ముద్దాయిల తలలపైనుంచి తాను పెట్టించినానని, అతని తలపై గాయమున్నదో లేదో తాను చూడలేదని సాక్షి కిషన్‌చంద్ తెలిపెను.

తరువాత భారతరక్షణాశాఖలో పనిచేసే ఉద్యోగి ఎస్. ఆర్. సైగల్ సాక్ష్యమిచ్చెను. అతడు గత జనవరి 19 నాటికి భారత సైన్యాలలో, తంతిశాఖలో పనిచేయుచుండెను. అతని పని ఢిల్లీ నుండి యితర ఉద్యోగుల బ్రంతు ఇతి ఫోను టెలిఫోను యిక్ చేయుట. జనవరి 19 న అతడు టెలిఫోను యిక్ చేసెను. దాని నెం 8094. యిక్కింగ్ కొంచెపైన విషయాలన్నీ అతడు వ్యాపారంతోనే చిత్రించెను. వి చారణ యింతే సాక్షి చుట్టుకి కోర్టు శేషపతికి వాయిదావేయబడెను సైగల్‌పై క్రాసు పరీక్ష జరుగలేదు.

ఇండియా సైనికోద్యోగి భార్య హత్య

కలకత్తాలో దురంతం

కలకత్తా, సెప్టెంబరు 2: మేజర్ జి. సీ. జోసేజా అను ఇండియా సైనికోద్యోగి శౌర్య నేటి ఉదయం విలియంకోటలోని వారిగృహంలో గుచ్చిపడియుండెను. ఆమె మెడకు ఒకతాడు కట్టబడియున్నది. ఆమె భర్తకు బలమైన గాయములు తగిలెను. తాను తమ రెండు సంవత్సరముల వయస్సు గల కుర్రవానితో గతరాత్రి వేరొకగదిలో నిద్రపోయినానని, అర్ధరాత్రివేళ కుర్రవాడు ఏడ్చుట ప్రారంభించగానే భార్యను పిలుచు నుద్దేశ్యముతో భార్యఉన్నగది వేపు పోవుచుండగా ఎవరో తన తలపై కర్రతో గట్టిగా మోదినారనీ, తనకు వెంటనే స్పృహతప్పిపోయినదనీ మేజరు పోలీసులతో చెప్పెను. తిరిగి స్పృహవచ్చునప్పటికి తన మెడకు ఒకతాడు కట్టబడియున్నదని మేజర్ చెప్పెను. తర్వాత తాను భార్యగదిలో ప్రవేశించగా ఆమె మరణించియున్నదనీ, ఆమె మెడకు ఒకతాడు కట్టబడియున్నదనీ కూడ మేజర్ చెప్పెను. ఈ మేజరు పంజాబ్‌నుండి వచ్చియుండెను. ఇతనిని టిఫెట్టునకు బదిలీ చేయుచు ఉత్తరువులు పంపబడెను. ఇంతవరకు పోలీసులు ఎవరనీ అరెస్టుచెయ్యలేదు.

కలకత్తా రేవు కార్మికులపై పోలీసు తాల్పులు

18 మందికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 2: కలకత్తా రేవు కార్మికులపై పోలీసులు నేడు తుపాకులు కాల్చిన ఫలితంగా 18 మంది గాయపడిరి. తీవ్రంగా గాయపడిన 5 గురు ఆస్పత్రిలో చేర్చబడిరి. ఆంతకుముందు వారిపై బాష్పవాయు ప్రయోగము జరిగెను.

రేవు కమీషనర్లకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఇటీవల బర్తరఫు చేయబడిరి. దానిపై కార్మికులు సమ్మె ప్రారంభించిరి. సమ్మె విరమింపలసినదని ఉద్యోగించుటకు వచ్చిన కొందరు అధికారులపై కార్మికులు చేతులు కలగజేసుకొని నిర్బంధములో నుంచిరి. వారిని విడిపించుటకు పోలీసులు బలగా వారిపై గూడ కార్మికులు దౌర్జన్యం నూపించిరి. 4 గురు పోలీసు అధికారులకు రాళ్ల దెబ్బలు తగిలెను. దానిపై పోలీసులు ముందు బాష్పవాయు ప్రయోగము, పిదప తుపాకి కాల్పులు చేయవలసి వచ్చినదని తెలియుచున్నది.

బొంబాయిలో అరబ్ అరెస్టు

17 పిస్తోళ్లు, 3 రివాల్వర్లు పోలీసుల స్వాధీన

బొంబాయి, సెప్టెంబరు 2: బొంబాయి పట్టణ్ బ్యాంగ్రీకాల్గ్ నేడు పోలీస్ అబ్దుల్లా మన్సూర్ అను ఒక అరాబ్బును అరెస్టుచేసిరి. ఇతడు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటుండెను. అతని సామానులో దాచియ్యగా 17 పిస్తోళ్లు, మూడు రివాల్వర్లు, 269 రౌండ్ల మందుగుండు సామాను కనిపించినవి. మన్సూర్ నేడు బొంబాయికి రాగానే పోలీసులకు అప్పగించబడెను. ఇతడు 'స్టాగ్‌అఫ్ ఈజిప్టు'లో వచ్చెను.

4 గురి అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 2: బొంబాయి పోలీసులు ప్రేలుడు పదార్థములను అమ్మచున్నారనే నేరంపై 4 గురిని అరెస్టుచేసి, నేడు చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుఎదుట హాజరుపరచగా, వారిని సెప్టెంబరు 16 వరకు రిమాండులోనుంచవలసిందిగా మజిస్ట్రేటు ఉత్తరువు చేసెను.

కాందీశీక దుకాణదార్లపై బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: నేడు గాంధీ జాతీలో ఊరేగింపు జరుపుచున్న కాందీశీక దుకాణదార్లను చెదర కొట్టుటకుగాను పోలీసులు బాష్పవాయును ప్రయోగించిరి. పాత ఢిల్లీలోని చాందీ చౌకునకు కాందీశీక దుకాణదార్లు బహిర్భవించకుండా చేసినందుకుగాను నిరసనగా జిల్లా మాజిస్ట్రేటు ఉత్తరువులను ధిక్కరించుచు ఊరేగింపును నేడీసిరి. పోలీసులు బాష్పవాయువును ప్రయోగించిన సందర్భంలో ఒక పెద్ద తగిలి ఒకడికి గాయమయ్యెను. 22 మంది కస్టడీలోకి తీసుకొన బడిరి. వీరితో కలిపి యిప్పటికి పంజాబు ప్రజారక్షణ చట్టం కింద అరెస్టు చేయబడిన వారి సంఖ్య 250.

విజయవాడ ధనవనిర్మాణ, తాపీ, పట్రంగి, కమరం, రంగుపనివారల సంఘం సమావేశం తిరువరపెట్టి నారాయణ గారుగారి అధ్యక్షతను జరిగెను. కార్మిక సంఘములు, ఆశయములను గురించి మరపిల్ల చిట్టిగారు ప్రసంగించిరి. తర్వాత కొన్ని తీర్మానాలు చేయబడెను.



ఇండియన్ కాఫీ బోర్డు

మేజర్ ఫూల్ వేలముల ప్రోగ్రాం

సెప్టెంబరు 1948

దిగువ సెంటరులలో ఒక్కమారుగా 1948-వ సంవత్సరము సెప్టెంబరు 10 వ తేదీ శుక్రవారము ఫూల్ కాఫీయొక్క వేలములు జరుగును.

1. కాలికట్. 2. కోయంబత్తూరు. 3. కన్నూరు సరిచి. 4. మెట్టుపాలయం. 5. బోడినాయకనూర్. 6. హాస్సూర్. 7. మైసూరు. 8. చిక్‌మగళూరు.

బోర్డువారిచే నిర్వహింపబడుచున్న అక్షాంశపు లిస్టులోగల డీలర్లు మాత్రమే యీ వేలములలో పాల్గొనవచ్చును.

1. కన్నూరుసరిచి పట్ట వేలములో కన్నూరుసరిచి వేలములలోని డీలర్లు మాత్రమే పాల్గొనవలయును.

2. మెట్టుపాలయంవద్ద వేలములో మెట్టుపాలయం, త్రిచూరులోని డీలర్లుమాత్రమే పాల్గొనవచ్చును.

3. బోడినాయకనూర్ వద్ద వేలములో పట్టివీరన్‌పట్టి, తూత్తుకుడి, మధుర, దిండిగల్లు, విరుధ్‌నగర్, కారైకుడి, కుంభకోణంలోని డీలర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

4. కాలికట్‌వద్ద వేలములో మంగుళూరు, విరుధునగర్, పట్టి వీరన్‌పట్టి, కాలికట్, బొంబాయి, కోయంబత్తూరు, మద్రాసు, కారైకుడి, దిండిగల్, త్రిచూరు, ట్యూటికారన్, కుంభకోణం, మధుర, ఉడిపి, పుత్తూరు డీలర్లు మాత్రమే పాల్గొనవలయును.

5. కోయంబత్తూరువద్ద వేలములో కోయంబత్తూరు, మద్రాసు, కాలికట్ డీలర్లు మాత్రమే పాల్గొనవలయును.

6. చిక్‌మగళూరువద్ద వేలములో మైసూరుస్టేటు, మద్రాసు, బొంబాయి, ఉడిపి, పుత్తూరు, మంగుళూరు, గుంటూరు డీలర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

7. హాస్సూరువద్ద వేలములో మైసూరుస్టేట్, మద్రాసు, గుంటూరు డీలర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

8. మైసూరువద్ద వేలములో, మైసూరుస్టేట్, మద్రాసు డీలర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

వేలము ఫలితములు 21-9-1948 తేదీన బెంగుళూరునుండి చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరుచే ప్రచురింపబడును. దబ్బుచెల్లింపు విషయములకై 24-9-1948 తేదీన అమ్మకం జరుగును.

తిరువాన్కూరులో వేలాం తేదీలు స్థానికముగా తెలియచేయబడును.

★ ★ ★

లోకల్ కాఫీ వేలములు

లోకల్ కాఫీవేలములు దిగువ స్థలములలో జరుపబడును :—

గురువారం 9-9-1948 - మద్రాసు: నెల్లూరు, సౌత్ కార్కాటు, నార్త్ కార్కాటు, చిత్తూరు (కుప్పం డిస్ట్రిక్టు మినహా) చిల్లరవర్తకులు, రోస్టర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

గురువారం 16-9-1948 - కోయంబత్తూరు: కోయంబత్తూరు, (కొల్లేగల్ మినహా) నీలగిరి, శేలం జిల్లాలు (హోసూరు మినహా) పాంఘాటు తాలూకా చిల్లరవర్తకులు. రోస్టర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

గురువారం 16-9-1948 - మైసూరు: మైసూరు, మండ్యజిల్లాలు, కొల్లేగల్ చిల్లరవర్తకులు, రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

సోమవారం 20-9-1948 - బెంగుళూరు: బెంగుళూరు సిటీ, సివిల్‌స్టేషను & డిస్ట్రిక్టు, కోలార్ డిస్ట్రిక్టు, తుంకూరు డిస్ట్రిక్టు, కుప్పం, హిందూపూర్, హోసూరు (శేలం డిస్ట్రిక్టు) చిల్లరవర్తకులు, రోస్టర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

మంగళవారం 21-9-1948-చిక్‌మగళూరు: చిక్‌మగళూరు, హాస్సూర్, చిరల్‌దుర్గ, షిమోగ జిల్లాల చిల్లరవర్తకులు, రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

శుక్రవారం 23-9-1948 - తిరుచినాపల్లి: తిరుచినాపల్లి, తిరునల్వేలి, మధుర, రామనాథపురంజాపూరుజిల్లాల చిల్లరవర్తకులు, రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

గురువారం 23-9-1948 - త్రిచూరు: కొచ్చిన్ స్టేట్, సుబ్రంచేరి, చిల్లరవర్తకులు, రోస్టర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

శుక్రవారం 24-9-1948 - మద్రాసు: మద్రాసు సిటీ, చెంగల్‌పట్టు జిల్లా చిల్లరవర్తకులు, రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

ఆదివారం 26-9-1948 - బళ్లారి: బళ్లారి, అనంతపురం (హిందూపూర్ మినహా) కడప, కర్నూలుజిల్లాల చిల్లరవర్తకులు రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

సోమవారం 27-9-1948 - బెజవాడ: కృష్ణా, గుంటూరు జిల్లాల చిల్లరవర్తకులు రోస్టర్లు మాత్రమే పాల్గొనవచ్చును.

మంగళవారం 28-9-1948 - నిజామాబాద్: తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం, గంజాంజిల్లాల చిల్లరవర్తకులు. రోస్టరులు మాత్రమే పాల్గొనవచ్చును.

లోకల్ కాఫీ వేలములలో బోనాఫైడ్ చిల్లరవర్తకులు, రోస్టర్లు మాత్రమే పాల్గొనుటకు అనుమతింపబడుదురు. మేజరు ఆక్షనం అక్షాంశపు లిస్టులో గల డీలర్లు యీ వేలములలో పాల్గొనరాదు.

బెంగుళూరు, ఆగస్టు 30, 1948.

సి. ఐ. మధియూ,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

రిజిస్టర్డు నెం. 8321

KAKA BRAND SOAP
REGD. TRADE MARK No 8321
కాకా మార్కు సబ్బు
PALACE SOAP WORKS,
PROPS: MR. GREEN & MULU CHETTY & SONS
MADRAS
No 9 Acharappan St, G.T Madras

CATARACT
Try Dogan's 'EYE-CURE' (Regd) guaranteed, Specific for CATARACT and all other eye-troubles. No risk. Thousand cured without operation. Safe sure world wide reputed and tested. Success guaranteed. Particulars free Price Rs. 3. Postage As. 12. Please Correspond in English.
KAMALA WORKS, (A. F.)
Panchpatta, Bengal

కుష్ఠు బొల్లి
వగైరా మేహమచ్చలు, నెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం.
జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

Preferred
BECAUSE THEY ARE
Pre-TESTED

We do not sell any vegetable and flower seeds and bulbs unless they have undergone a careful and prolonged germination test. Thousands of professional and amateur gardeners order from us year after year because they can rely on the freshness, excellent quality and germination of Pocha's pedigree seeds and bulbs.

Pocha's Seeds Satisfy!

Write for free Catalogue

PESTONJEE P. POCHA & SONS, LTD.
8 NAPIER ROAD, POONA

P.P.S 48/4 K.F.S

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలో మా టీ అమ్ముటకు కమీషనుతో నెలకు రు. 75/-లమీద సమర్థత వారు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయగలరు. I.P. Syndicate, P.B. No. 2126, CALCUTTA 1.

CHEMICAL MANURES

For immediate booking from Northern India one hundred tons of Superphosphate (16/18 per cent) and Six hundred Bengal Maunds of Potassium Nitrate (... per cent, with not more than 1 per cent chlorides). Interested Manure Licensees may please Correspond forfurther particulars, with Box No. 1412 C/o Andhra Patrika, Madras.

చిత్రకోట కొండ మూలిక

దీనిని 18-9-48న పూర్ణిమనాడు తీసుకుంటే పుసం పూర్తిగా నయ మవుతుంది. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Mahatma SWAS (DAMMA) WALE,
P. O. Chitrakot. U.P.

తిలక్ మిస్కి
ఇంగువ
గడియారం బ్రాండ్
రూపాయి రం
మెంతాల్
రామపువ్వు
పచ్చకర్పూరం

లీసు ధరలకు హోల్ సేల్ గాను, చిల్లరగాను సప్లయిచేయబడును.

గోపాల్ జీ చాంప్ షి అండ్ కంపెనీ,
గోవిందప్పనాయకన్ వీధి, జి.టి.మదరాసు.
పోస్టుబాక్సు నెం. 1782.

తరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స. ... ల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వసూలుచేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు, కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya,
P. O. Raniganj, (Burdwan.)

కోరివి గ్రామం నిర్మానుష్యం

రజాకార్లు, నిజాం పోలీసుల నిరంతర దాడుల ఫలితం

విజయవాడ, సెప్టెంబరు 2: నిజాం సంస్థాన వరంగల్లుజిల్లా మహబూబాబాద్ తాలూకాలోని కోరివి గ్రామం రజాకార్లు, నిజాం పోలీసులు నిరంతరం దాడులు జరిపిన ఫలితంగా ఆ గ్రామస్తులు దానిని పూర్తిగా ఖాళీచేసి యితర ప్రాంతాలకు వెళ్లిపోయినారని సంస్థాన కాంగ్రెస్ ప్రకటన వలన తెలియుచున్నది. పై విషయమును గురించి వివరములను తెలియజేయుచు, ఆగస్టు 27న ఆగ్రామంలోని 20 భవనములు నేల మట్టం చేయబడినవనీ, 50యిండ్లు దహనం చేయబడినవనీ, సంస్థానకాంగ్రెస్ ప్రకటించెను. ఫలితంగా 50వేలరూపాయలు నష్టము సంభవించిన దని అంచనావెయ్య బడినది. ఈ గ్రామంనుండి పారిపోయిన ప్రజలు సమీపంలో నున్న అరణ్యములలో తలదాచుకొనుచున్నారు అని ఆప్రకటనలో తెలుపబడింది.

హైదరాబాద్ ప్రతినిధివర్గం లండన్ ప్రయాణం వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 2: ఐక్యరాజ్య సమితికి పోవు హైదరాబాద్ ప్రతినిధివర్గం లోగడ నిర్ణయింపబడిన విధంగా సెప్టెంబరు 10 వ తేదీ నాటికి లండన్‌కు చేరదని రూఢిగా తెలియుచున్నది. ఈ ప్రతినిధివర్గం సెప్టెంబరు 15 తర్వాత హైదరాబాద్ నుండి బయలుదేరవచ్చును. భద్రతా మండలి పారిస్ సమావేశప్రారంభ దినమందే హైదరాబాద్ ప్రతినిధివర్గం హాజరుకావలసిన అవసరం లేదనీ, అదే యీ ఆలస్యమునకు కారణమనీ తెలియుచున్నది. భద్రతామండలి హైదరాబాద్ సమస్యను గురించి తప్పక ఆలోచించగలదనీ, అయితే అది అత్యావసరంగా ప్రధమముగా చర్చించవలసిన విషయము లనేకము మున్నవనీ, అందుచే హైదరాబాద్ విషయంచివరకు చర్చింపబడవచ్చునని ఇక్కడ అభిప్రాయపడుచున్నారు. (స్వ. వి.)

కర్నూలులో అరెస్టు

కర్నూలు, సెప్టెంబరు 2: స్థానిక రైల్వే స్టేషనులోని స్పెషల్ పోలీసులు, హైదరాబాద్‌లోని వనపర్తి సంస్థానమునకు చెందిన కోమటి బూసియ్య అను వానిని, సంస్థానంలోకి ఎలక్కాయలను యితర వస్తువులను రెండు కూజాలలోను, ఒక చేతిసంచిలోను దాచి, దొంగతనంగా రవాణాచేయుటకు ప్రయత్నించినా డను నేరంపై, నేడు హైదరాబాద్ పోవు ఎక్స్‌ప్రెస్ రైలుబండిలో పోబోవు చుండగా అరెస్టు చేసిరి.

నిజాం ప్రముఖ కమ్యూనిస్టు గుర్రం రామారావు అరెస్టు

విజయవాడ, సెప్టెంబర్ 2: గుర్రం రామారావు అను సంస్థాన ప్రముఖ కమ్యూనిస్టును కృష్ణాజిల్లా స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు వెంకటేశ్వర రావు గారు అరెస్టుచేసిరి. పోలీసులు అతనివద్దనుండి ఒక రివాల్వరును, పైలును పట్టుకొని స్వాధీనంచేసుకొనిరి. కంచికచర్లలోని ఆతని యింటిపై దాడిచేసి సోదా జరిపినప్పుడు అనేక కూటాలు, మందుగుండు సామానుకూడ దొరికినది.

విజయవాడ డి. జె. ఎస్. పి. వెంకటప్పయ్యనాయుడుగారు కమ్మవారిపాలెంపై దాడిచేసి 11 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసెను. (స్వ. వి.)

నిజాం సైనికులకు, గ్రామరక్షణ దళములకు సంఘర్షణ

విజయవాడ, సెప్టెంబరు 2: నిజాం సంస్థాన రైల్వేలైనులోని బోనకల్, మధిరస్టేషన్లమధ్య కాపలా రైలు పోవుచుండగా బాంబు పేలుడు సంభవించినదనీ, ఆ సందర్భంలో నిజాం సైనికులకు, సంస్థాన కాంగ్రెస్ గ్రామరక్షణదళము వారికి సంఘర్షణ జరిగినదనీ, యిక్కడకు వార్తలు వచ్చినవి. ఆగస్టు 31 వ తేదీ సాయంకాలం 6 గం. ల వేళ బోనకల్, మధిరస్టేషన్లమధ్య కాపలా రైలుపోవుచుండగా గోవిందాపురం గ్రామపరిసర ప్రాంతంలో బాంబుపేలుట సంభవించినదనీ, వెంటనే ఆ రైలులోనున్న సైనికులు రైలును ఆపునేసి, యీ పేలుడుకు కారణభూతులైనవారు చుట్టుప్రక్కల పొదలలోను, పొలములలోను దాగి యున్నారేమో అని వాటిపై తుపాకులు కాల్చిరి. తుపాకీ కాల్పులు వినపడగానే గోవిందాపురం పరిసర గ్రామాలలోని సంస్థాన కాంగ్రెస్ గ్రామరక్షణదళముల వారు గ్రామాలపై దాడి జరుగుచున్నదని భావించి సంఘటన ప్రదేశమునకువచ్చి, నిజాం సైనికులపై కాల్పులు జరిపిరి. ఇరుపక్షముల మధ్య తుపాకీ కాల్పులు ఒక అరగంట జరిగినవి. చివరకి కాపలా రైలు బోనకల్లునకు వెళ్ళిపోయెను. స్వ. వి.

ధనసంపాదనయే మన ఉమ్మడి సమస్య

చైర్‌మన్ల సమావేశములో శ్రీగోపాలరెడ్డి వివరణ

స్థానికసంస్థల విద్యాప్రచార బాధ్యతలు

చెన్నపట్నం, సెప్టెంబర్ 3: నిన్న రాష్ట్ర మ్యునిసిపల్ చైర్‌మన్లు డా॥ పి. యస్. శ్రీనివాసన్ అధ్యక్షతన క్రింద రాజాజీహాల్‌లో సమావేశమై, చైర్‌మన్ల సంఘమును నిర్మించుటకు తీర్మానించిరి. సంఘనిబంధనలను, సంఘమును ప్రభుత్వమువారు గుర్తింపవలెనని కూడా తీర్మానించిరి. అధ్యక్ష కార్యదర్శులతో సహా 17మంది చైర్‌మన్లు, ఈ సంఘమున కెన్నుకొనబడిరి.

అధ్యక్షుడు: శ్రీ టి. కె. రామ (మధుర) ఉపాధ్యక్షుడు: డా॥ ఎ. ఆర్. మీనన్ (పాలఘాట్) కార్యదర్శి: డా॥ టి. వి. యస్, చలపతిరావు (విజయవాడ) సభ్యులు: శ్రీయుతులు యల్. సి. పై (నుంనుమాని) కుట్టి కృష్ణనాయర్ (కాలికట్) యస్. బ్రహ్మయ్య(ఏలూరు) ఆర్. సత్యనారాయణ (తెనాలి) వి. సుబ్రహ్మణ్యనుప్ప (గుడివాడ) డి. కుప్పురావు (నంద్యాల) పి. శేషయ్యచెట్టి (కడప) సి. యస్. రామయ్య (తిరుపతి) అయ్యాస్వామి వాండయార్ (తంజావూరు) పళని సామిగౌండర్ (తిరుపూరు) సూర్యనారాయణ (కాకూరు) డా॥ మేఘనాథన్ (కూనూరు), వీరరాఘవన్ (వాలాజాపేట) సుబ్రహ్మణ్యపిళ్లై (పాలంకోట).

తర్వాత, ప్రభుత్వమువారు డిస్ట్రిక్టు మ్యునిసిపాలిటీల చట్టమునకు తలపెట్టిన సవరణలు అసంపూర్తిగా, అభివృద్ధినిరోధకముగా నున్నవనియు, చట్టమునంతటిని స్థానిక స్వపరిపాలనానుగుణముగా మార్చవలెననియు, తీర్మానించిరి.

తిరిగి సాయంత్రము చైర్‌మన్ల సమావేశమైరి. శ్రీ అవినాశలింగం చెట్టి ప్రసంగించుచూ, నూతన విద్యాసంస్కరణల నమలుపరచుటలో స్థానికసంస్థలు సంపూర్ణముగా సహకరింపవలెనని కోరిరి. ఇంతవరకు 27 మ్యునిసిపాలిటీలలో మాత్రమే నిర్బంధ ప్రాథమిక విద్య(ప్రవేశపెట్టబడినది. నిర్బంధ విద్యావ్యాప్తిచేయుటకు కావలసిన ధనము, ఉపాధ్యాయులు లేరు. ప్రస్తుత నిబంధనల ప్రకారము స్థానికసంస్థల ఆదాయము పెరుగుటకు వీలులేదు. క్రొత్త పన్నులను విధించుట అవసరము. ఈ విషయమును పరిశీలించుటకై ఒక పుపసంఘమును నియమింపప్రభుత్వ మాలోచించుచున్నది. ఈ మధ్య వినోదపు పన్నును అధికము చేయుటచే మ్యునిసిపాలిటీల ఆదాయము రూ 38553 వేల నుంచి రూ 120 లక్షలకు పెరిగినది.

వార్ధా విద్యావిధానమును ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టుట ప్రభుత్వ నిశ్చయమై యున్నది. ఈ పాఠశాలలలో నూలువడకుట, ఆరోగ్యవిధులు, తోటపని, పరిశుభ్రత, మన పెద్దల చరిత్రలు నేర్పబడును. ఈ కార్యక్రమము విజయవంతమగుటకు మ్యునిసిపాలిటీలు తోడ్పడవలెను.

హైస్కూలు విద్యాకార్యక్రమములో ప్రవేశపెట్టబడిన సంస్కరణలతోపాటు, నిర్బంధ సైనిక శిక్షణనుకూడా విద్యార్థులకివ్వవలెనని ప్రభుత్వ మాలోచించుచున్నది. ఈ విద్యాసంస్కరణలకు ఖర్చులో సగము ప్రభుత్వమే భరించును. ప్రభుత్వమిట్టి బాధ్యతవహించుట స్థానికసంస్థల కెంతయో లాభకరము. ఉపాధ్యాయులను తరుచు బదిలీలు చేయుటవలన అసలు పని చెడిపోవుచున్నది. ఉపాధ్యాయుల నగౌరవపరుచుట విద్యకు హానికరము. శ్రద్ధగలిగించి, మనసెల్లలు అభివృద్ధిపొందుటకు సంపూర్ణముగా పాటుపడుట అవసరమని విద్యామంత్రి ఉపన్యసించెను.

సమావేశాధ్యక్షుడు డా॥ శ్రీనివాసన్ మంత్రిగారికి కృతజ్ఞతలెల్పుచూ, బాధ్యత వహించుట కవసరమగు హక్కులు మ్యునిసిపాలిటీలకు లేవనిరి.

తదుపరి శ్రీ గోపాలరెడ్డి మాట్లాడుచూ, ఉపన్యాసములకంటె, తమ ఆర్థికస్థితిపై మంత్రులతోడనో లేక ప్రభుత్వ కార్యదర్శులతోడనో చర్చించుట బాగుండునని, "మీ సమస్య, నా సమస్య ఒకటే. మీకూ ధనములేదు. నాకూ లేదు" (నవ్వు) అని గోపాలరెడ్డిగారనిరి. ప్రజలకు పనులు సెక్కువచేయుటకై మ్యునిసిపాలిటీలకు డబ్బు కావలెను. అన్ని శాఖలకు సక్రమముగా ధనము నిచ్చుటకు, ఆదాయవ్యయములను సరిపుచ్చుటకు ఆర్థికశాఖ ప్రయత్నించుచుండును. మధ్యనిషేధము వలన బోడు రాబడి తగ్గిపోయినది. విద్యపై ఖర్చు అధికమయినది. హైదరాబాదు సమస్యవలన, కమ్యూనిస్టులవలన, పోలీసు ఖర్చు లెక్కువయినవి. ఏపనినైనను రాష్ట్ర రక్షణ ముఖ్యముకదా. కాని స్వదేశ్యము వలన ప్రతిఫలమేమి అని ప్రజలడుగుదురు. ఈ వేడ్కలలో మనము చేసినపనిని ప్రజల ముందు పెట్టవలెను. రాబోవు పది, పదహేను ఏండ్లలో మనము చేయవలసినపని ఎంతయో ప్రాముఖ్యతవహించును. ప్రజలు విమర్శింతురు. మనకు ఆర్థిక-చిక్కు లనేకము. సలహాదారుల పాలన కాలములో, విద్యాశాఖపై ఆశ్చర్యము వహించినస్త్రీతీగారు వినోదపు పన్నులో 90 వంతులు స్థానికసంస్థల కిచ్చెను. రిజిస్ట్రేషన్ లోనివచ్చు అధికాదాయమునుకూడా మ్యునిసిపాలిటీల కిచ్చెను. ఇంకనూ ఆదాయమును పెంపుచేయు మార్గములను చైర్‌మన్ల సమావేశమువారు ఆలోచించి, ప్రభుత్వమునకు సూచింపవచ్చును. రవాణాను, ఎలెక్ట్రిసిటీని తమకివ్వమని మ్యునిసిపాలిటీ లడుగుచున్నవి. సినిమాథియేటర్లను నడిపెదమనికూడా అనుచున్నారు. ఎలెక్ట్రిసిటీ విషయమై ప్రభుత్వ నిర్ణయముండనే యున్నవి. మిగిలిన అంశముల విషయమై కొంతకాలము వేచియుండవలెను. అనేక మ్యునిసిపాలిటీలకు సక్రమమైన నీటి సప్లై గాని, మురుగునీరుపోవు వనతులుగాని లేవు. నిర్బంధ విద్యావ్యాప్తిని చేయుతాహతు లేదు. పరిస్థితులు చక్కబడుటకు కొంత కాలము పట్టును. ప్రస్తుతము అమ్మకపు పన్నులవలన ఆదాయము హెచ్చుచున్నది. అమ్మకపుపన్నులను వసూలు చేయుటలో మ్యునిసిపాలిటీలు, ప్రభుత్వముతో సహకరింపవచ్చును. కాని, సహకరింపమని అడుగుటకు భయపడవలసి వచ్చుచున్నది. వారు తమ [illegible] భాగము నీయవలెనని అడుగుదురు! అందు[illegible]టులు ఒకటే-అందరూ దేశాభివృద్ధికై పాటుపడుచున్నారు. ఎక్కువడబ్బు లేకున్న ఏమియు చేయజాలము. స్థానిక సంస్థలు కరువుభత్యము నివ్వలేమనుటచే, ప్రభుత్వము ధనసహాయము చేయు మన్నది. మ్యునిసిపాలిటీల ఆదాయములో నూటికి, పదినుంచి పదిహేను వంతులవరకు ప్రభుత్వమునుండియే వచ్చుచున్నది. ఇంతకంటె ప్రభుత్వ మేమి చేయగలదు?

అప్పులు తీసికొనుట

స్థానిక సంస్థలు కూడా అప్పులు తీసికొను హక్కును కలిగి యుండవలెనని కొందరి వాదన. ఈ వాదన సమంజసమైనది కాదు. ప్రభుత్వమే అప్పులు తీసికొనుట మానివైచినది. కావలసిన ధనమును కేంద్ర ప్రభుత్వమునుండి తీసికొనుచున్నది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వము అప్పులిచ్చుచునే యున్నది. మంచిరోజులు రాగలవనే ఆశింతము. ముందుముందు బాగుగా ప్రజాపయోగములను చేర్చ ప్రయత్నింపగలము. ఈలోగా ఓటర్ల జాబితాలను తయారు చేయవలసి యున్నది. చైర్‌మన్లు, సమగ్రమైన జాబితాలను తయారు చేయించుటకై కృషి చేయగోరుచున్నాను అని గోపాలరెడ్డిగారనిరి.

డా॥ శ్రీనివాసన్ వందనములర్పించెను. సమావేశము నేటికి వాయిదా పడెను.

మునిసిపల్ సంఘాధ్యక్షుల సంఘం

చెన్నపట్నం, సెప్టెంబరు 2: మునిసిపల్ సంఘాధ్యక్షులు ఒకసంఘము ఏర్పరచవలెనని యీదినం తీర్మానించిరి. అందులో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కార్యదర్శి కలిగి 17 మంది కార్యవర్గసభ్యులు ఉండెదరు. ఈ కార్యవర్గపు ఎన్నిక యీ సుధ్యాహ్నం జరుగనున్నది.

చెన్నపురిలో జరుగుచున్న మునిసిపల్ సంఘాధ్యక్షుల సమావేశమునకు వచ్చిన వారు యీనాటి నగరములోగల పేపుల్సు పార్కు, అయోకవిహార్, పెనాయనగర్, టి. బి. ఆసుపత్రి మున్నగు ముఖ్యస్థలములను దర్శించిరి.

దక్షిణాఫ్రికా ఘెట్టోచట్ట సవరణ

భారతప్రభుత్వ వైఖరిని గూర్చి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఘెట్టో చట్టమును, భారతీయ ప్రాతినిధ్యపు శాసనమును సవరించుటకు దక్షిణాఫ్రికాప్రధాని చేసిన నిర్ణయమును గూర్చి పండిట్ నెహ్రూ భారతశాసన సభలో ఇట్లు చెప్పెను. "ప్రాతినిధ్యపు శాసనప్రకారము భారతీయులకు ఎన్నుకొనే హక్కు ఇవ్వబడినది. కాని వారికి ప్రాతినిధ్యంవహించే అభ్యర్థులుమాత్రం యూరపియన్లు. ఈ శాసనమునకు భారతీయు లెప్పుడూ వ్యతిరేకులు. ఇప్పుడు దీన్ని రద్దుచేసినమాత్రమున వారికి వచ్చే నష్టమే మున్నది? దీనిని గురించి భారతప్రభుత్వము ఏమీ చర్య తీసుకొనదలచలేదు.

ఈ సమస్యపై భారతప్రభుత్వ 1946,1947 ఐక్యరాజ్యసమావేశములలో విదితమైనదే. ఈ ఏటి సమావేశములోకూడ ఇండియా ఈ సమస్య నెత్తుకొని వాదించనున్నది.

టర్కీ బల్గేరియాల మధ్య నిషిద్ధ ప్రాంతం

ఇస్తాంబుల్, సెప్టెంబర్ 2: రాజకీయ శరణార్థులు టర్కీలోకి పారిపోకుండా టర్కీ-బల్గేరియా సరిహద్దులో మూడు మైళ్ల పొడుగున బల్గేరియనులు ఒక నిషిద్ధ మండలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ రోజు వార్తలు వచ్చినవి.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలు

ఆంధ్రకాంగ్రెసు సమావేశం

చెన్నపట్నం, సెప్టెంబరు 3: మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు కార్యవర్గం సెప్టెంబర్ 4వ తేదీసాయంత్రం 3 గంటలకు ఆంధ్రజిల్లా కాంగ్రెసు కార్యాలయములో జరుగును. శ్రీయులు సుబ్బారావుగారు అధ్యక్షత వహించెదరు. మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలనుగురించి సమావేశం చర్చించగలదు. సభ్యులందరును తప్పకుండా సమావేశానికి రావలసిన దని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

300 బేళ్ల గుడ్డ పట్టుకోబడెను

అహమ్మదాబాద్, సెప్టెంబరు 2: 300 బేళ్ళ వస్త్రములను రవాణా చేయుటకు వర్తకులు ఎగుమతి పర్మిట్లను పొందియుండిరి. కాని ఆ సరకును వారు రవాణా చేయక రహస్య గిడ్డంగులలోనే నిల్వ ఉంచుకొనిరి. నేడు అహమ్మదాబాదులో పోలీసువారు డజను గిడ్డంగులను సోదాచేసి యీ 300 బేళ్ళ వస్త్రముల సరకును పట్టుకొనిరి.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 3:

పేరుసెనగ: (532 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సెల్ఫుటాక్సుతో సహా) బజారు(పాతది) రు. 143, 148-8.0 ఆఫీసువద్ద రు.

పేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సెల్ఫ్‌టాక్సుతోసహా) రు. 305, 306 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ పక్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది రు. 347, 350-0-0

కొబ్బరినూనె (39 పౌను గల డబ్బా) రు. 26-8-0, 27-0-0

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్టు బొమ్మ సెల్ఫుటాక్సుతో సహా రు 79-0-0 పెట్లా బంగారు తులం 112-0-0 మూసలబంగారు 116-0-0. సీమవెండి తులం 100-కి (రెడి) 176-0-0 తులం వెండి 1-13-0.

పంచదార

"కాన్పూరు" (2 అందర్సు) రు. 112-8-0, 113 8-0.

మద్రాసులో హవుమార్కెటు

ఇనుము కొయ్యమరచీలలు(ప్లిల్లింగురేటు. అణాలు 14నుండి రు 1-8-0 వరకు, ఇత్తడి నీటికుళాయిలు ఒక్కొక్కటి ¼" రు. 2/-½" రు 2-8-0 ¾ రు 3-8-0, యం. యస్. చదరపు యిరుసులు (హండ్రెడ్ వెయిట్ 1 కి) రు 17-4-0 యం. యస్. గుండ్రని పట్టెలు ½" పైగా రు 17-4-0 1/2" రు 17-7-0 3/8" రు18-8-0 1/4" రు 21 (హండ్రెడ్‌వెయిట్) మలాంతరులు 10 జి.రు21-8-0 24 జి. రు22-10-0 26 జి. రు 24-8-0 (హండ్రెడ్‌వెయిట్) బేలింగ్ పీపాకట్లు ¾" రు 22-4-0 ½" రు 54-12-0 హండ్రెడ్‌వెయిట్, మలాంతిగెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రు 31-8-0 నుండి 44-4-0 ముళ్ళతీగెలు 12 జి రు 39-0-0 హండ్రెడ్‌వెయిట్ 1 కి యం. యస్. గడియలు చీలలు 1/4" 5/16" పౌను 1 కి రు 1-12-0 3/8" రు 1-0-0 ½" 0-10-0 నుండి 0-12-0 కోణములు కేకులు హండ్రెడ్‌వెయిట్ 1 కి 16-12-0 నుండి రు 17-12-0 ఆర్. యస్. దాచాకమ్ములు హండ్రెడ్‌వెయిట్ 1 కి రు 16-12-0.

అక్టోబరు 30.97/30.98 డిసెంబరు 30.85/

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 2:

అక్టోబరు	30.90/30.93
డిసెంబరు	30.76
మార్చి	30.55/30.56
మే	30.31
జూలై	29.22/
అక్టోబర్	26.61/
డిశంబరు	26.41/

నా.

మిడ్లింగ్ హోజరు		31.80
అక్టోబరు	(గరిష్ఠధర)	30.99
	(కనిష్ఠధర)	30.87

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వల	30.95
నిన్న		30.81
,, ముగింపు	వల	30.90
నిన్న		30.97

కాటన్ వేస్టు అమ్మకం

మెషీనులు, గ్యాస్ ప్లాంట్లు తుడుచుటకు, పరుపులకు, దిండ్లకు, వాడుటకు కావలసిన అన్నిరకాల కాటన్ వేస్టుకు మాకు వ్రాయండి. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Purushotham Murarjee,
Cotton Waste Merchants,
5 Keshava Iyer Street,
Madras 3.

ఎం. ఎస్. ఎం. రైల్వే - మార్పుచేసిన బండ్ల రాకపోకలు

క్రిందికి చనువుడు ఢిల్లీ కి. (పోక) గం. ని.	1-8-1948 నుండి గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్ స్టేషనులు	పైకి చనువుడు ఢిల్లీ నుండి గం. ని.	11-8-1948 నుండి మద్రాసు - బొంబాయి ఎక్స్‌ప్రెస్ స్టేషనులు	(పోక) గం. ని.
15-40	మద్రాసు సెంట్రల్ R.	10-50 రాక	మద్రాసు సెంట్రల్ E.	10-10
		(పోక)	అరక్కోణం E. I.	11-47
17-30	నూజూరుపేట	8-52	తిరుత్తణి	12-08
19-20	గూడూరు E. I.	7-37	నగరి	12-24
20-01	నెల్లూరు	5-05	పుత్తూరు	12-45
21-18	బిట్రగుంట E.	4-10	రేణిగుంట E. I.	13-43
22-37	ఒంగోలు E. I.	2-24	కోడూరు	14-34
23-19	చిన్నగంజాం	1-51	రాజంపేట	15-05
23-45	చీరాల 4-వ	1-08	నందలూరు	15-32
2-వ రోజు 1-25	తెనాలి E. I. రోజు	0-09	కడప E. I.	16-28
2-50	బెజవాడ E. I.	23-20	కమలాపురం	16-52
3-50	పవర్‌పేట	21-19	యర్రగుంట్ల	17-11
4-07	ఏలూరు E.	21-10	ముద్దనూరు	17-30
4-54	తాడేపల్లిగూడెం	20-05	కొండాపురం	18-10
5-32	నిడదవోలు I.	19 35	తాడిపత్రి	18-38
6-08	గోదావరి	18-16	రాయలచెరువు	19-05
6-40	రాజమండ్రి E.	18-05	గుత్తి E.	20-14
8-28	సామర్లకోట E. I.	16-43	గుంతకల్ E. I.	22-25
9-41	తుని E.	14-57	ఆదోని	23-22
11-07	అనకాపల్లి	13-51	కోవిగి	23-51
12-20	సింహాచలం	13-10	తుంగభద్ర నదీ (మంత్రాలయ)	0-36
13-42	విజయనగరం E. I. T.	11-30	రాయ్‌చూర్ E. I.	2-00
15-08	సీతానగరం	9-54	కృష్ణా	2-39
16-43	రాయగడ E. T.	8-20	యాదగిరి	3-55
18-08	మునిగూడా	6-45	వాడి E.	4-49
18-48	లంజిగర్ రోడ్డు	5-56	షాబాద్	5-23
20-51	కంటబంజి E. T.	3-54	గుల్‌బర్గా	6-02
22-13	కరియర్ రోడ్డు T.	2-28	కురులా	6-48
3-వ రోజు 0-30	మంబెర్‌హాసాడ్	3-వ 0-24	డుడ్‌నీ	6-58
1-28	రాయ్‌పూర్ E.I.T.	రోజు 0-05	అకల్‌కోట రోడ్డు	7-37
3-50	డోంగర్‌గర్ E. I. T.	21-56	హోట్‌గీ I.	8-07
5-20	గోండియా E. I. T.	20-00	టికేకర్‌వాడి	8-35
6-07	తుంసార్ రోడ్డు T.	18-25	షోలాపూర్ L. R.	9-13
8-45	నాగపూర్ E. I. T.	16-48	కుర్దువాడి E.	10-36
13-47	ఆమ్లా E.	12-35	పూమల్‌వాడి	11-48
17-11	ఇటార్సి E. I.	8-25	దౌండ్ E.	12-58
19-59	భోపాల్ E.	5-54	పూనా E. I.	14-23
22-38	బీనా E. 2-వ	3-18	కిర్కీ	14 36
4-వ రోజు 1-49	జాన్సీ E. I. రోజు	0-21	లోనవ్‌లా	15 34
3-30	గ్వాలియర్	22-06	కల్యాణ్ E.	17-09
5-44	ఆగ్రా కంటోన్మెంటు E.	20-14	దాదార్	17-48
7-14	మథురా E.	18-43	బొంబాయి E. I.	18-20
10-30	ఢిల్లీ E. I.	15-15		(పోక)
(రాక)		(పోక)		

E. యూరోపియన్ స్టయిల్ రిఫ్రెషుమెంటు రూము.
I. ఇండియన్ స్టయిల్ రిఫ్రెషుమెంటు రూము.

మద్రాసు - వాల్తేరు ఇష్టమీద దానికి సంబంధించిన బ్రాంచి లైనులమీద మార్పులకు ఆంధ్రపత్రిక 31-7-48 తేది పత్రికను చూడుడు.

T. టీ, కాఫీ
L. R. లైట్ రిఫ్రెషుమెంటు రూము.

నోటు: డైరింగ్ కార్ (యూరోపియన్ స్టయిల్) సర్వీసు కడపనుండి గుత్తికి ఎక్స్‌ప్రెస్‌మీదను, గుత్తినుండి కడపకు మెయిలు మీదను 30-8-1948 నుండి మానివేయబడినది.

దయచేసి దీనిని భద్రపరిచి వుంచండి! అది మీకు కావలసి వచ్చును.

నొప్పి పోటుగల పొక్కిన పాదములా?

ఈ ప్రపంచ ఖ్యాతిగాంచిన జాంబక్ వాడండి.

అద్భుతమైన యీ వనమూలికాతైలము జాంబక్ నొప్పిని, వాపును తగ్గించి, పగిలిన చర్మమును మాన్పును. మీ పాదములను గుణపరచి ఆరోగ్యస్థితిలో నుంచును. జాంబక్‌వల్ల కాయలు, కణుపులు కరిగి, శీఘ్రముగా మానిపోవును. జంతువుల క్రొవ్వు లేదని పూచీ యివ్వబడును.

చర్మవ్యాధులకు. దెబ్బలకు, కీటకముల కాటులకు, పోటు నొప్పిగల పాదములకు, పండరముల పోటుకు, శ్రేష్ఠమైనవి.

జాంబక్

శమనపరచి, మాన్పు విషనివారక మైన తైలము.

Zam-Buk

ఏజంట్లు:-మెసర్సు దాదా అండ్ కో., వైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్‌మిక్‌శ్చర్ మరియు మాత్రలు

వాడుడు. ఐ. ఎం. ఎస్, డాక్టర్లచే శిఫార్సుచేయబడినవి. కెమిస్టులవద్దను, నరుసుండురావు మొలోసు దొరకును, సోల్ పెడ్లింగ్ ఏజంట్సు:—

P. M. PATNI & Co. PRINCESS STREET, BOMBAY. 5 Tel Add. Licos

గంటల పంచాంగం

సర్వధారి సం॥ భాద్ర॥ శు॥ ప్రథమ
1948 సం॥ సెప్టెంబరు 4 శనివారం
శ ప్రథమ ప 12 58 పూర్వ ఉ 6-52వర్జ్యం
ప॥-13 ల 2-38 కు.
శు విదియ సెప్టెంబరు 5 ఆదివారం
ఆ॥విదియ ప 9-23 హస్త రా 1-34 వర్జ్యం
ప 11-34 ల 1-0 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥భాద్ర॥ శు॥ ప్రథమ
శనివారం

ద్రవ్యోల్బణ సమస్యా పరిష్కారము

ద్రవ్యోల్బణము ఒక్క భారత దేశమునకు మాత్రమే సంబంధించిన సమస్యగాదు. ప్రపంచ రాజ్యములన్నియు ఈ సమస్యను ఎదుర్కొనవలసియున్నది. ప్రాన్సులో క్షణక్షణము మంత్రివర్గములు మారుటకు ఏ మంత్రివర్గము స్థిరముగ ఉండజాలక పోవుటకు ఈ సమస్యయే కారణము. బ్రిటన్ అమెరికాలందు, ప్రభుత్వములు యుద్ధానంతరము కూడ యుద్ధకాలపు ఆర్థిక విధానమునే అనుసరించుచుండుటవలన ఈ ప్రమాదమును కొంతవరకు నివారింపకలిగెను. అమెరికాయందు అత్యధికముగనున్న డాలరులను ప్రపంచ రాజ్యములకు పంపకముచేయును ట్రూమన్ ప్రభుత్వము డాలరు కొనుగోలు శక్తిని కొంతవరకు నిలుపకలిగినది. బ్రిటన్‌లో ఉత్పత్తిని వృద్ధిచేసి ప్రభుత్వము పౌను విలువ పడిపోకుండచేసెను. రష్యా, మైనాలందు నిర్మాల్యమైనరుబుల్, డాలరును నిర్మూలనముచేసి కొత్త నాణెములను ప్రవేశపెట్టెను. ఈ విధముగ ప్రతిదేశము 'అధిక ద్రవ్యచలామణి' సమస్యను పరిష్కరించుటకు వేరువేరు మార్గములను అనుసరించుచుండెను.

భారత దేశమున యుద్ధము పరిసమాప్తమైన వెంటనే పెద్దనోట్ల చలామణిని రద్దు చేయుచు, క్రమముగ చలామణియందున్న నోట్ల మొత్తమును తగ్గించుచు ఈ ద్రవ్యోల్బణ సమస్యా పరిష్కారమునకు ప్రయత్నములు ప్రారంభమైనవి. కాని 1947 మార్చి నుండి ప్రభుత్వము చలామణి యందున్న ద్రవ్యమును పరిమితము చేయు విధానమును వదలివేసి తిరిగి నోట్ల మొత్తమును హెచ్చుచేయ నారంభించెను. 1946-47 సంవత్సరమున 13 కోట్ల 30 లక్షుల రూపాయల విలువకు చలామణి యందున్న నోట్లను ఉపసంహరించి యుండగ 1947-48 సంవత్సరమున అదే కాలములో 26 కోట్ల 90 లక్షుల రూపాయలకు అదనముగ నోట్లను జారీ చేయుట జరిగినది. 1946 సెప్టెంబరునుండి 1947 మార్చి వరకు అప్పటి ప్రభుత్వము 5 కోట్ల రూపాయలకు అదనముగ నోట్లను జారీ చేసియుండెను. 1947 సెప్టెంబరునుండి 48 మార్చివరకు 128 కోట్లకు నోట్లను జారీ చేసియుండెను. ఈ విధముగ "ఉత్పత్తి" మితిమించి జరుగుచున్నందున నోట్ల విలువ తగ్గిపోవుట సహజము. ఇదే విధముగ ప్రజోపయోగ వస్తువులు కూడ ధారాళముగ ఉత్పత్తి యగుచుండిన దేశ ఆర్థికస్థితి ఇప్పటి అంత అధ్వాన్నముగ యుండి యుండెడిది గాదు. అట్లుగాక 'ద్రవ్యోత్పత్తి' అధిక మగుటయు వస్తూత్పత్తి విపరీతముగ తరుగుటయు నేటి విషమ పరిస్థితులకు కారణమైనది. వస్తువుల ఉత్పత్తి పెరగనంతకాలము ఈ సమస్య తృప్తికరముగ పరిష్కారము కాజాలదు.

వస్తువుల ధరలు పెరుగకుండ కంట్రోలు విధించినట్లే రూపాయి విలువ పడిపోకుండకూడ ఒకవిధమైన కంట్రోలును విధించుట అవసరము. దేశ పునర్నిర్మాణకార్యములకేగాక, కాశ్మీరుయుద్ధమునకు, ఇతర దేశములందలి భారత రాయబార కార్యాలయములకు, అంతర్జాతీయ సమావేశములకు భారతప్రతినిధివర్గములను పంపుటకు కూడ భారతప్రభుత్వమునకు ఎంతో అధికముగ ధనము కావలసియున్నది. పన్నుల విధింపువలనను, అప్పులవలనను ఇది లభ్యము కానపుడు ప్రభుత్వమునకు గల ఒక్కమార్గము నోట్లను అచ్చువేయుటే. ప్రభుత్వపన్ను విధానము ఫలితముగ పరిశ్రమలు దెబ్బతిని పోయినవి. పారిశ్రామికులు సహాయ నిరాకరణ విధానమును అనుసరించుచుండిరి. తత్ఫలితముగ ప్రభుత్వము నూతన ఆర్థిక విధానమును అవలంబించుటతోబాటు, నూతన పారిశ్రామిక, కార్మిక జాతీయాభివృద్ధి విధానములను అనుసరింపవలసి యుండును. ఈ సమస్య తృప్తికరముగ పరిష్కార మైనచో దేశ స్వాతంత్ర్యము స్థిరపడగలదు.

కాశ్మీరు కమిషను

పాకిస్థాను ప్రధాని, విదేశాంగ మంత్రితో సంప్రదింపులు

కరాచీ, సెప్టెంబరు 2: ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమిషనువారు నేటి పూర్వాహ్నము 11-55 కు పాకిస్థాను విదేశాంగ మంత్రియు, కామన్వెల్తు సంబంధముల శాఖ మంత్రియునగు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌గారిని మరల కలిసికొని మాడు గంటల సేపు సంభాషించిరి. పాకిస్థాన మంత్రివర్గ కార్యదర్శి మహమ్మదాతీగారును, కమిషను కార్యదర్శి లెఫ్టినెంటు జనరల్ అక్బరుగారును సభలోనుండిరి. నేటి సాయంకాలము 6-30 కు కమిషను వారు పాకిస్థాను ప్రధానియగు లియాకతాలీఖాన్ గారిని కలిసికొని చాటలాడిరి. (ఎ. ప్రె.)

వివిధరంగాలలో శత్రువు చెల్లాచెదరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:—పూంఛ్ ప్రాంతంలోనున్న శత్రుస్థావరములపై మన సైన్యములు హఠాత్తుగా దాడిచేసి వాటిని పూర్తిగా నాశనంచేసి యుండుటకు పూర్చుకొనిపోయినవి. ఈ దాడి ఆగస్టు 28 రాత్రి జరిగెను. అని రక్షణశాఖవారు ఈ రోజు ప్రకటనచేసిరి. మన సైన్యములు శత్రుస్థావరములపై జాడిచేసినప్పుడు శత్రువు తికమకపడి తత్కారముంచుకు 4 శవములనువదలి పారిపోయెను. ఈ శవములు అక్కడ కనపడినవి. 29 వ తేదీ ఉదయం శత్రువు పురోగమనంలోనున్న మన సైన్యములపై ఎడతెగకుండా అగ్నివర్షం కురిపించెను. శత్రువు మన సైన్యములపై 90 మోర్టారుబాంబులను ప్రయోగించి తిరోగమించెను. జంఘార్ అనతిని ప్రదేశంలో మోర్టారుబాంబులతో తిరగబడుచున్న శత్రుదళములను మన సైన్యములు చెల్లాచెదరు చేసినవి. నౌషేరా, రాజౌరీ ప్రాంతంలోకూడ శత్రువులను మన శిబిరంగిదళములు చెల్లాచెదరుచేసినవి. తిత్వాల్ రంగంలో యుద్ధం యింకా జరుగుచునే యున్నది. ఉరీ, ఫూంఛ్, రంగంలోని మన సేనలు శత్రువును చుట్టుముట్టినవి. మన సిరంగి దళములు శత్రువుతో తలపడి శత్రు మోర్టారుబాంబులను ధ్వంసంచేసినవి. రాయల్ ఇండియా దళమువారు మన పదాతిదళములతో సహకరించుచు విజృంభించిరి.

ప్రోమ్ పైకి బర్మా అదనపు సేనలు

రంగూన్, సెప్టెంబరు 2: రంగూన్‌కు నాయవ్యంగా ప్రోమ్ నగరంపై సాగుతున్న ముష్టికిలో బర్మాప్రభుత్వం నేడు అదనపు సేనలను ప్రయోగించినది. ప్రభుత్వ ప్రతినిధి తెలియజేస్తున్నాడు. ప్రోమ్ ముట్టడిలో గస్టీలాలను పైచేయి బర్మా తప్పక ఉపయోగిస్తుంది.

ఆంధ్రరాష్ట్ర ఆందోళన గురించి ప్రధాని అభిప్రాయములు

మద్రాసు అసెంబ్లీలో ప్రశ్న పరంపర

భాషారాష్ట్రాల గూర్చి అరగంట చర్చకు స్పీకరు అంగీకారము

చెన్నపట్నం, సెప్టెంబరు 3:—నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్నలకాలంలో మహమ్మద్ అబ్దుల్ సలాంగారు మద్రాసు ప్రధాని పత్రికాప్రతినిధుల సమావేశములో మాట్లాడుచూ "ఆంధ్ర రాష్ట్రాందోళన ఉద్యోగములకోరకు కొద్దిమంది విద్యావంతులు చేయునదిగాని, సామాన్యులకు ఇది పట్టలేదు, అని చెప్పినమాట వాస్తవమేనా అనియు, అట్లు చెప్పినచో ప్రధాని ఏమి చెప్పెనా? లేక వ్యక్తిగతముగా చెప్పెనా అని అడిగిరి.

సభానాయకులు గోపాలరెడ్డిగారు ప్రధాని సమాధానముగా ఆ ప్రకటన సరిగాదనిరి. "నేను తిరిశులలో ఉపన్యాసముగా చెప్పిన అనేక ఖండనములకు తప్పు అన్వయము చెప్పి, సందర్భ శుద్ధిలేకుండా, అసంగతముగా తప్పు అభిప్రాయము కలుగునట్లుగా ప్రకటించబడెను" అని ప్రధాని సమాధానముగా గోపాలరెడ్డిగారు చదివిరి. ఆ చెప్పినమాటలు వ్యక్తిగతముగానే చెప్పితిమని ప్రధాని సమాధానమని సభానాయకులు తెలిపిరి.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య:—ప్రధాని ఇచ్చిన సమాధానము గందరగోళముగా ఉన్నందున వారు అసలు అన్నమాటలు ఏమో చెప్పెదరా?

శ్రీ గోపాలరెడ్డి:—అది ఆశువుగా ఇచ్చిన ఉపన్యాసము.

శ్రీ రాఘవయ్య:—ఆ విధముగా నిందారోపణచేసి ఉపన్యసించుటలో ప్రధాని తలపెట్టిన ప్రయోజనమేమనిరు, భాషారాష్ట్రములు అవసరమని చెప్పుచూ, ఆంధ్ర రాష్ట్రాందోళనాపరులు పవుల పేటకాళ్లు అని అనెనా జేబా అనియు నేను అడుగుచున్నాను.

స: దానికి సమాధానము చెప్పవలసిన అవసరములేదు. అది ఆయన వ్యక్తిగత దోరణిలో చెప్పినది. ఈ ఉప ప్రశ్నలన్నిటికి సమాధానము చెప్పవలసిన అవసరములేదు.

శ్రీ దిగుమర్తి రామస్వామి: 'నేను చెప్పినదాని అంతర్యమిది' అని తర్వాత ప్రధాని దిద్దుకొనెనుగదా?

స: వేరే ప్రశ్న వెయ్యండి..

మహమ్మద్ ఖాన్‌గారు: ఒక తమిళమంత్రి చెప్పినదానిని ఒక ఆంధ్ర మంత్రి సమర్థించుటలో సంకటము కనిపించుటలేదా (నవ్వు. వినుడు. ప్రతిపక్షుల హర్షధ్వానాలు)

స: అంధ్రులేగారు, తమిళులేగారు, ముస్లిం మంత్రివర్గమున్నను ఒకరికొకరు సమాధాన మిచ్చుటలో ఇబ్బందిలేదు. (ప్రభుత్వమంత్రుల హర్షం.)

ప్ర: ప్రధాని ఏమిచెప్పినా సభానాయకుడు ఆ అభిప్రాయముతో ఏకీభవించుచున్నాడా? ఇప్పుడు భాషారాష్ట్రనిర్మాణము సందర్భమున ప్రధాని అభిప్రాయమేమి?

స్పీకరు: అట్టి ప్రశ్నను వెయ్యరచ్చునని నేననుకొనను.

డా॥ సుబ్బరాయన్:—మొదటి వ్యవహారాలు మొదట అని భారతప్రభుత్వ విధానం దర్శమున తెలుపలేదా?

సమాధానములేదు.

సభాంగారు:—ప్రధాని చెప్పినది తప్పుగా పడితే అన్ని పత్రికలూ తప్పుగా ప్రచురించునా? తప్పయినచో సవరణ ఎందుకు ప్రచురిచలేదు.

స:-అన్ని పత్రికలు ఒకే విధముగా ప్రచురించినంతమాత్రమున అది సరి అనియా, ప్రభుత్వము సవరణ ఇవ్వవలెననియు విధిలేదు.

రజాఖాన్‌గారు:—ప్రధాని ఎప్పుడు మాట్లాడినా పత్రికలవారు ఎల్లప్పుడూ తప్పుగానే వ్రాయుచుందురేమి? (నవ్వు)

స:-దానికి మంత్రి బాధ్యుడుగాడు (ప్రభుత్వపక్షమువారినవ్వు)

బేగం అబిదాఅలీ:-మంత్రులు ఉపన్యాసములు చేయునప్పుడు, తప్పులుపడినాయని అనుకుండా వ్రాసినచోటుట ఉత్తమము కాదా?

స:-సాధ్యమైనంతవరకు ప్రధాన విషయములపై వ్రాయులకు యత్నించుదుము. ఆశువు గామాట్లాడినప్పుడు అద్భుతముగా మాట్లాడుదుము. (నవ్వు)

అన్వర్ గారు: భాషారాష్ట్ర) నిర్మాణమను మహాసమస్యను తేల్చవున్న సందర్భమున ప్రధాని అవ్యక్తముగా అటుల మాట్లాడుట తగునా?

స: ప్రతి సభ్యుడు తన అభిప్రాయములను చెల్లడించవచ్చును.

బేగం అబిదాఅలీ: ప్రధాన మైన విషయములపై ప్రధాన ప్రకటనలు చేయునప్పుడు నక్కచాగా భావముల కూర్చుకొని, తప్పు అర్థములకు అవకాశమివ్వకుండా మాట్లాడుట మేలు గాదా?

స: మాకు వ్యవధిలేదండి బేగంగారూ (నవ్వు)

సలాం: ఏమంత్రి కామంత్రి ఎవరి యిష్టమువచ్చినట్లు వారు మాట్లాడుట మేనా? ఒక సమష్టి బాధ్యత అనేది లేదా?

స: భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళికి సమాధానమిచ్చుటలో సమష్టిబాధ్యత ఉన్నది. దాని కితోడు వ్యక్తిగత ప్రకటనలు, అభిప్రాయములు వెల్లడించుకొను హక్కు ఉన్నది.

డా॥ సుబ్బరాయన్: సభవారి తీర్మానము భాషారాష్ట్ర నిర్ణయము గావలెనని ఉండగా దానికి వ్యతిరేకముగా మాట్లాడుట తద్విరుద్ధముగా వర్తించుటగాదా?

స: అట్లు చెప్పుట తీర్మానమునకు వ్యతిరేకముగాపోవుట కానేకాదు. మెజారిటీ నిర్ణయమునకు ప్రతికూలముగా పోవుట కాదు. ఆ తీర్మానము ఎప్పుడు అమలుజరుపుట అన్నది ప్రశ్న. అందులో ఎవరి అభిప్రాయము వారు వెల్లడించుకొనవచ్చును.

రాఘవయ్య: ప్రధాని వ్యక్తిగతలేఖలో దాలో ఆ మాటల అన్నానను చున్నారు. కాబట్టి ప్రభుత్వమువారు సవరణ ఏమో చెప్పి ప్రధాని ఏమి అన్నదీ ప్రకటించగలరా?

స: అటువంటి పని చేయుటకు మేము ఒప్పుకోము.

శ్రీ బి. యన్. మూర్తి: అసలు ఉద్దేశ్యముల వ్యక్తీకరించుచూ ప్రధాని ఒక వివరణ ఇచ్చెదరా?

స: వారికి అవసరమని తోచిన దోచేసెదరు గాని ఒకరు నిర్బంధించినపుడు చెయ్యరు.

డా॥ సుబ్బరాయన్: మంత్రుల వ్యక్తిగత అభిప్రాయాలంటూ ప్రభుత్వ తీర్మానాలనేవి వుండగా ప్రకటించుచుండుట పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధమని సభానాయకులకు తెలియునా (వినుడు, వినుడు)

శ్రీ గోపాలరెడ్డి: కాదు.

హామీద్ ఖాన్‌గారు: ప్రధాని అభిప్రాయాలతో సభానాయకులు ఈ సందర్భమున ఏకీభవించుచున్నారా?

స: పత్రికలలో ప్రకటించబడిన ఉపన్యాసము తప్పనుచున్నప్పుడు అభిప్రాయ ఏకీభావముగాని విభేదముగాని ఎక్కడ?

మహమ్మద్ ఇస్మాయిల్: భాషారాష్ట్రాలు నిర్మించవలెనని సభవారు తీర్మానించిన తరి, మద్రాసు ప్రభుత్వము దానికి అనుకూలముగా వ్రాసినారా? అయినచో, ఒక శాసనసభ్యుడు తద్విరుద్ధముగా వర్తించవచ్చునా?

స: ఏ వ్యక్తిగాని దానికి వ్యతిరేకముగా పోయినది లేదు. గౌరవసభ్యుని ప్రశ్నకు సెంటికి భాగమునకు "అవును" అని సమాధానమిచ్చుచున్నాను. ఏ మంత్రిగాని సభా తీర్మానమునకు వ్యతిరేకముగ పోయెనని నే ననుకొనను.

రాజమన్నార్ చెట్టిగారు: 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' అనుగూ లేచి గౌరవసభ్యురాలు మంత్రులు ఉపన్యాసములు వ్రాసి చదవవలెనని చెప్పుటలో మంత్రులు అసమర్థులని వ్యంగ్యముగా ఆరోపించలేదా అని అడుగగా సభ్యులు విరగబడి నవ్వగా 'లేదు లేదు' అని కొంచెము కేకలువేసిరి.

డా॥ సుబ్బరాయన్: భాషారాష్ట్ర తీర్మానమునకు బద్ధులమని ప్రభుత్వము తీర్మానించినట్లు తెలియునా?

స: బాగా తెలియును.

శ్రీ దిగుమర్తి రామస్వామి: ప్రధాని ఉపన్యాసమునకు, భాషారాష్ట్ర సంఘ ప్రశ్నావళికిచ్చిన సమధానమునకు సమన్వయము ఉన్నదా?

స్పీకరు: వేరే ప్రశ్న వెయ్యండి.

గుంటూరు నరసింహారావుగారు: చిన్నవారి మొదలు ప్రధానివరకు ఉపన్యాసాలు సి. ఐ. డి. లు వ్రాసుకుంటూ ఉంటారుగదా? రికార్డులు తెప్పించి ప్రధాని ఏమి చెప్పినారో తెలుపుతారా?

స: మేమా అవసరపడలేదు

శ్రీ ఎన్.నాగప్ప: మంత్రులు బాధ్యతారహితులై ప్రకటనలుచేస్తూ ఉపన్యాసాలు చేసేబరులు గుర్తుపెట్టుకుండా మిన్నకుండుట ఉత్తమంగాదా? (నవ్వు)

స: బాధ్యతగల మంత్రులు బాధ్యతగల ప్రసంగములు చేసెదరు.

శ్రీ రాఘవయ్య: ప్రధాని అభిప్రాయానికి, సభా తీర్మానానికి విరుద్ధం ఉన్నందువల్ల సరియైన సంగతిని ప్రభుత్వం ప్రకటిస్తారా?

స: తమిళములో నాము చేసిన ఉపన్యాసాన్ని పత్రికలు తప్పు వ్రాసినవని ప్రధాని మరి మరి చెప్పుచున్నప్పుడు సవరణలు ఇవ్వవలసిన పనిలేదు.

మాలిక్: అది ఆశువుగా ఉపన్యసించినప్పుడు చెప్పిన మాటలంగానియు, బాధ్యతగల పత్రికాప్రతినిధులు సమావేశములో ఈ మాట లన్నారనియు మంత్రిగారికి తెలియునా? పత్రికా ప్రతినిధుల సభలో తెచ్చిన వ్యవహారమనియు, బహిరంగసభలలోకి కాదనియు తెలియునా? వార్త పడినాక పత్రికా ప్రతినిధి సమావేశములు విరమించినమాట నిజమా?

స: బహుశః హామీదవేటలో ప్రధాని చేసిన ప్రసంగమును గూర్చి పత్రికా ప్రతినిధులు అడిగి వుండవచ్చు. అసలు ప్రసంగమే తప్పుగా పడినదనుచున్నారుగా!

రజాఖాన్‌గారు: ప్రధానికి సంబంధించిన ప్రశ్న వచ్చినప్పుడు ప్రధాని సభలో ఉండకుండా ఉండుట సభానాయకులకు చాలా ప్రతిబంధకముగా ఉండి సంకటావస్థ కలుగుటలేదా? ప్రధాని హాజరై ఉండుట సభా నాయకులకు సహాయకరము గాదా?

సభానాయకులు: సభాధ్యక్షుల నిర్ణయము ప్రధాని బదులు ఏ మంత్రి అయినా సమాధానము చెప్పవచ్చునని ఉన్నది. అట్టి ఎడ దానికి వ్యతిరేక మేమీ ఇందులో లేదు.

డా॥ సుబ్బరాయన్: ఇట్టి సందర్భంలో ఆయన ఏమి మాట్లాడినారో ఇప్పటికైనా ప్రకటింతురా?

స: అశువుగా ఇచ్చిన ఉపన్యాసము ప్రకటించలేము.

భాషారాష్ట్రాల గూర్చి చర్చ

భాషారాష్ట్ర విచారణ సంఘం వచ్చున్నందున భాషారాష్ట్ర నిర్మాణము ప్రధానమైనందున ఈ విషయము చర్చకు అరగంట వ్యవధి ప్రత్యేకించ వలెనని బి. ఎన్. మూర్తిగారు అడుగగా స్పీకరు అంగీకరించిరి.

దక్షిణాఫ్రికా వ్యాపారస్తంభన

(1-వ పేజి తరువాయి)

దక్షిణాఫ్రికా ఈ వేళ సమావేశంలో హెచ్చరించినది.

ఈ అంశంమీద చర్చజరిగినమీద ఆటమ్యుత్తుడు డానాలిటీ గ్రేసూచన మీద, సమావేశం ఈ కింది విధంగా నిర్ణయించినది: ఈ వివాదాంశం సక్రమమా కాదా ఇప్పుడు నిర్ణయించటం జరగదు. అయినప్పటికీ చివరికి అవధరమైతే ఉపసంహరించుకునే ఉద్దేశంతో, దక్షిణాఫ్రికా దీనిమీద సంతకంచేయవలెను."

ఈ నిర్ణయంవలన ఇండియా, పాకిస్థాన్‌లు తమవిధానాన్ని కొనసాగించుకునే అవకాశం కలిగినది. భారతప్రతినిధి డాక్టర్ మాట్లాడుతూ ఈ నిర్ణయానికి తమకు సంతోషమే కాని, దక్షిణాఫ్రికా ఉపసంహరణాధికారం ఇవ్వటానికి భారత ప్రభుత్వం అంగీకరిస్తుందో, లేదో తెలియదని అన్నాడు.

వలసలగురించి సమితి సంఘమునకు నివేదిత

రాజకీయాభివృద్ధిప్రసక్తిలేదు

జనీవా, సెప్టెంబరు 3: లేన 42 కాలనీల ఆర్థిక సాంఘిక అభివృద్ధిని గురించి బ్రిటను ఐక్యరాజ్య సమితి సంఘమునకు నివేదికను సమర్పించినది. రాజకీయ అభివృద్ధి ప్రసక్తిలేదు. ఈ విషయమై కూడ నివేదికను సమర్పించునట్లు చూడ కొంతమంది ప్రయత్నించిరి. గాని బ్రిటను అంగీకరించలేదు. అలా సమర్పించునట్లు చూడవలెనని రష్యా, ఈజిప్టు, సిరియా, భారతదేశములు కలసి ఒక తీర్మానముచేసి సమితి సర్వసభ్య సమావేశమునకు పంపుదునని గతంత్రి అనుకొనిరి. ఇలా రాగలదని గ్రహించే వలసల అంతరంగిక విషయములో సమితి అనుకొనిరి. ఇలా రాగలదని గ్రహించే వలసల అంతరంగిక విషయములో సమితి ప్రసక్తి చేసికొనుటకు వీలులేదని బ్రిటను గత వారము ప్రకటన చేసినది. ఆరు రాజ్యములు మాత్రము కొంత రాజకీయ సమావేశమును తెలిసినవి. ఫ్రాన్సు అండోరా సూచించిన ఏ నివేదికను ఇవ్వలేదు. అది ఫ్రెంచి యూనియనులో సభ్యత్వంలేని వారి వాదము. ఉపసంఘము ఈ నివేదికలను పరిశీలించి సమితికి కొన్ని సిఫారసులను చేసెదరు.

ఆర్థిక దిగ్బంధనమునకు నిజాం ప్రతిక్రియ

అవసర ఆర్థికసంఘ స్థాపనము

హైదరాబాదు, సెప్టెంబరు 2: హైదరాబాదుపై భారత ప్రభుత్వము అమలు చేసిన ఆర్థిక దిగ్బంధనమును ప్రతిఘటించుటకై నిజాంప్రభుత్వమువారు అవసర ఆర్థిక సంఘము ఒకటానిని స్థాపించియున్నారు. సంస్థానములోక్క ఉత్పత్తి విపంస్థాన ప్రధానావసరములకు అనుగుణముగా చేయుట ఈ సంఘ ప్రధాన కర్తవ్యమై యుండును. ఈ బోర్డుకు సాంఘిక సలహాను, ప్రజలు లివ్వదగిన సలహాను పెంచుటకు నాల్గు ఉపసంఘములు నియమించుటకు వీలు కలిగినవి. ఈ ఉపసంఘములు ఈ క్రింది విషయములను విచారించి పరిష్కరించును: నిత్యమునియగు వస్తువులకు ప్రత్యామ్నాయముగా సంస్థానములో వస్తువులను ఉత్పత్తిచేయుట, ఫాక్టరీల, వర్క్‌షాపుల కంట్రోలు, ప్రధానావసరముల నిల్వయు, సప్లయిలకు ఉత్తమమార్గములు. విలువగల లోహములు రిక్విజిషనుల

ఐక్యయూరప్ సమాఖ్య

ఐక్యతాసమితిలో ప్రతిపాదన

ఇంటర్‌లాకెన్ (స్విట్జర్లండ్) సెప్టెంబర్ 2: రాబోయే సంవత్సరంలో అఖిల యూరపు రాజ్యాంగ పరిషత్తు నొకదానిని సమావేశపరచి, దానిచేత అమెరికా సంయుక్త రాష్ట్రాల సమాఖ్య పద్ధతిలో యూరపు సమాఖ్య లోక రాజ్యాంగ ప్రణాళికను రచయారు చేయించవలెనని ఈ వేళ ఇక్కడ యూరపు ఐక్యతా సమితి అధ్వర్యాన జరుగుతున్న పార్లమెంటుల సమావేశంలో ప్రతిపాదించబడినది. ఈ సమావేశంలో పాల్గొంటున్న 16 దేశాల ప్రధానులకు, విదేశాంగ మంత్రులకు, పార్లమెంటుల అధ్యక్షులకు ఐక్యతాసమితి ఒక లేఖను వ్రాసూ ఈ సూచనను చేసినది. 1949 మార్చి 31-వ తేదీలోగా పారిస్‌లో యూరప్ రాజ్యాంగ పరిషత్తును సమావేశ పరచమని ఈ పార్లమెంటులు మార్షల్ పథక నిర్వహణ సంఘానికి సూచించవలసినదని ఈ లేఖలో ప్రతిపాదించబడినది.

యూరపు సమాఖ్య విషయమై ఐక్యతా సమితి ఈవిధంగా తీర్మానించి నది: "యూరపు దేశాలన్నీ కలిసి ఆర్థిక రాజకీయ సూత్రాలమీద ఒక సమాఖ్య నేర్పరచుకొని, తమ హక్కులలోనూ ఆర్థికారాలలోనూ కొన్నిటినికి ఒక ఉన్నత వ్యవస్థకు అప్పగించవలసిన సమయం వచ్చినది. ఈవిధంగాచేసి, సమష్టి సంపదలన్నిటిని వినియోగించి ఆర్థిక, రాజకీయైక్యతను సాధించుటకు ప్రయత్నించవలెను."

ఈ తీర్మానమును 12 దేశాలకు చెందిన 200 మంది సభ్యులు చర్చించ నున్నారు.

బ్రిటిష్ కార్మికపక్షసభ్యుడు మాకే నిన్న సమాఖ్య నిర్మాణానికి ఒక సమగ్ర పథకాన్ని సూచించగా ఆర్థికసంఖ్యాకులు దానిని ప్రతిఘటించి అనేక సవరణలతో దానిని బలపరిచినారు. దానిమీదట ఆయన పది అంశాలతోకూడిన మరొక ప్రణాళికను సూచించారు. ప్రస్తుతం మార్షల్ పథకాన్ని ఆమోదించిన 16 దేశాలలోనూ సమాఖ్యను నిర్మించవలెనని, కాని రష్యా మొదలైన దేశాలు తరువాత చేరదలచుకుంటే ప్రవేశం ఇవ్వవలెనని ఆతడు ప్రతిపాదించినాడు. అఖిల యూరపు పార్లమెంటు సభ్య దేశాల అనుమతితో వాటి వలస రాజ్యాలను పాలించవలెనని కూడా ఇతడు సూచించినాడు. దీనిని కొన్ని సవరణలతో సమావేశం ఆమోదించినది. సవరణలతో అసలు ఆశయం భగ్నమవుతున్నదని చాలామంది ప్రతినిధులు విచారిస్తున్నారు.

బ్రిటిష్ కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ సమావేశానికి ఒక శుభసందేశాన్ని పంపినాడు.

బ్రిటిష్ ప్రతినిధి బాల్డ్విన్ మాట్లాడుతూ, యూరపు సంయుక్త శాసనసభలో బ్రిటిష్ కామన్వెల్త్ దేశాలూ, యూరపుదేశాల విశేష హక్కులూ ప్రాతినిధ్యం ఉండవలెనని ప్రతిపాదించినాడు.

ఇంతకుముందుగా సమావేశం ఈ కింది తీర్మానానికి అంగీకరించినది: "యూరపు సమాఖ్యను నిర్మించే విషయమై యూరపు సంయుక్త శాసనసభ ఆలోచించవలెను. ఇప్పుడే ఆ సమాఖ్య రాజ్యాంగమును నిర్మించే రాజ్యాంగపరిషత్తు ఏర్పడనక్కర లేదు."

న్యూఢిల్లీ, సెప్టెం 2: వివిధ దేశాల పార్లమెంట్ల ప్రతినిధుల సభ 37 వ సమావేశము రోమ్‌లో సెప్టెంబరు 6 నుండి 11 తేదీవరకు జరుగనున్నది. ఈసారికు భారత పార్లమెంటు ప్రతినిధులుగా డా॥ బి. వి. కేసకరు, శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గారు వస్తున్నారు. వీరు ఈ 4 న ఢిల్లీనుండి రోముకు బయలుదేరివెళ్తారు. రోములోపార్లమెంట్ల ప్రతినిధుల సభ పూర్తియైనతరువాత వీరు ఉభయులు ఇటాలియన్ ప్రభుత్వమువారి ఆహ్వానముపై ఇటలీయందు పారిశ్రామిక కేంద్రములను దర్శించెదరు. తరువాత అంతర్జాతీయాభివృద్ధిని గూర్చి ఆలోచించుటకు జనీవాలో సెప్టెంబరు 11 నుండి 17 వరకు జరుగు విశ్వపార్లమెంట్ల ప్రతినిధుల సభలో వీరు పాల్గొనుదురు. (ఎ. ప్రె.)

క్రొత్త పైంచి మంత్రుల నియామకం వాయిదా

ప్యారిస్, సెప్టెంబరు 3: కొత్తగా ఎన్నుకోబడిన ఫ్రెంచి ప్రధాని రాబర్ట్ షూమన్ తన నూతన మంత్రివర్గములో చేరియుండెడివారి పేర్లను ప్రకటించలేదు. స్వతంత్ర రిపబ్లికన్ పార్టీకి చెందిన ఎగువ సభ సభ్యుడైన యిద్దరు విషయమై కొంత వివాదముప్రసంగించుటచేత అసలు శాసనములో మంత్రివర్గపు పేర్లను ప్రస్తుతము బయలుదేరుటలేదని షూమన్ వాయిదా వేశాడు.

అనంతశయనం అయ్యంగారు

ఢిల్లీ, సెప్టెంబరు 3: భారత అధ్యక్షుని వేళ కానసభకు అనంతశయనం అయ్యంగారు నేడు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

రిజర్వుబ్యాంకును జాతీయంచేసేబిల్లు

భారతపార్లమెంటులో ప్రతిపాదన

ఇంపీరియల్ బ్యాంకు కూడా ప్రభుత్వపరం కావలెనని సభ్యుల కోరిక

ఇండియా పాకిస్థాన్‌ఖైదీల బదిలీబిల్లుకు శాసనసభామోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: రిజర్వుబ్యాంకును సంపూర్ణ ప్రభుత్వ స్వామ్యం క్రిందకు తీసుకొని వచ్చుటకు ఆర్థికశాఖామంత్రి కె. సి. నియోగీగారు అధినివేశ శాసనసభలో నేడొక బిల్లును ప్రవేశపెట్టిరి. నేటి సమావేశంలో బిల్లుయొక్క ప్రథమ ప్రతిపాదనకు సభికుల ఆమోదమును పొందడమైనది. (బిల్లు ద్వితీయ తృతీయ ప్రతిపాదనలు ఇంకా జరుగలేదు.) రిజర్వుబాంకును 1949 జనవరి 1 వ తేదీ నుంచి స్వాధీనం చేసుకోవలెనని ప్రభుత్వం ఉద్దేశించుచున్నదని కె. సి. నియోగిగారు సభలో ప్రకటించిరి.

రిజర్వుబ్యాంకును 1949 జనవరి 1 వ తేదీనుండి స్వాధీనం చేసుకోవలెనని ప్రభుత్వం యోచించుచున్నదని నియోగీగారు వెల్లడించిరి. ప్రభుత్వం వాటాదార్లకు ఎంత ప్రమాణములో నష్టపరిహారం చెల్లించవలచినదీ, గత శాసనసభా సమావేశంలో నే ప్రకటింపబడెననీ, షణ్ముఖం చెట్టిగారు నిర్వచించిన ప్రమాణములే ఈ బిల్లులో యథాతథంగా పొందుపరచబడినవనీ నియోగీగారు వెల్లడించిరి.

"ముందు, 1948 సెప్టెంబరు 30 వ తేదీ తరువాతగాని రిజర్వుబ్యాంకును జాతీయం చేసే బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టుటకు వీలుపడదనుకున్నాము. కాని పాకిస్థాన్ తన స్వంత బ్యాంకును అనుకున్నదానికంటే వేగంగా ఏర్పాటుచేసుకొని ఉండుటచేత, బిల్లును నెలరోజులు ముందుగానే ప్రతిపాదించుటకు వీలైనది. రిజర్వుబాంకు గవర్నరుకూ, ఇండియా ప్రభుత్వమునకూ మధ్య మొదటినుండీ చాలా సన్నిహితమైన సంబంధమే ఉంటూవచ్చినది. ఈ సంబంధమును క్రమబద్ధంచేయుట ఈ బిల్లుయొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఇండియాలో రిజర్వుబ్యాంకు స్థాపింపబడిన తొలి రోజులలో ప్రపంచం మొత్తంమీద 11 సెంట్రల్ బాంకులు ప్రభుత్వ పరమై ఉన్నవి; 1935 వ సంవత్సరం తరువాత కెనడా డెన్మార్కు, న్యూజిలాండు, పెరుగ్వే ప్రభుత్వములు ప్రైవేటు వాటాదారుల చేతులలోనుండి స్వదేశాలలోని సెంట్రల్ బాంకులను కొత్తగా స్వాధీనం చేసుకున్నవి.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం బ్రెజిల్, రుమేనియా, నెదర్లాండు, హంగరీ, బల్గేరియా, జెకోస్లావియా, నార్వే, ఫ్రాన్సు, ఇంగ్లండు ప్రభుత్వములూకూడా తమతమ కేంద్రబాంకులను ప్రైవేటు వాటాదారుల అధీనములోనుండి తొలగించి సంపూర్ణంగా స్వాయత్తం చేసుకొన్నవి. కాబట్టి ఇప్పుడు రిజర్వుబాంకును ప్రభుత్వపరం చేయుచూ మనం చేయబోతున్న శాసనం కాలగతికి అనుగుణంగా అభ్యుదయశీలిలో ఉన్నదని విస్పష్టం. రిజర్వుబాంకును ప్రభుత్వపరం చేయవలెనన్న ప్రస్తావన రంజేశ్లల క్రింద వచ్చింది. 1947 ఫిబ్రవరిలో, కేంద్రశాసన సభ రిజర్వుబాంకును ప్రభుత్వపరం చేయవలెనని కోరుచూ 2 వ తీర్మానం శాసనం చెసెను. ఈ తీర్మానం జరిగిన కొద్దిరోజులకు ఆనాటి ఆర్థికశాఖామంత్రి బజ్జెటు ఉపన్యాసంచేస్తూ, ప్రభుత్వం రిజర్వుబాంకును శాసనసభ కోరిక ననుసరించి జాతీయం చేయుటకు నిశ్చయించినదని వెల్లడించెను. 1948 ఫిబ్రవరి 4వ తేదీన నాపూర్వాధికారి అయిన షణ్ముఖం చెట్టిగారు శాసనసభలో ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు జబాబుచెబుతూ, ప్రభుత్వం రిజర్వు బాంకును జాతీయంచేయడానికి 1948 సెప్టెంబరు 30 తే తరువాత బిల్లును ప్రవేశపెటగలదని ప్రకటించెను; కాని పాకిస్థాన్ తన స్వంత బాంకును జులై 1 తేదీకే ఏర్పాటు చేసుకొని ఉండుటచేత, ముందు అనుకున్న దానికంటె త్వరగానే బిల్లును ప్రవేశపెట్టుటకు వీలైనది. రిజర్వు బాంకు మీద జనవరి 1 తే నుండి ప్రభుత్వ యాజమాన్యం ప్రారంభం కావలెనని ఉద్దేశిస్తున్నాము.

వాటాదార్లకు యిచ్చే నష్టపరిహారం నాపూర్వీకుడు చెప్పిన పద్ధతినే నిర్ణయింపబడుతుంది. బిల్లులో యాజమాన్యమునకు సంబంధించిన క్లాజు అన్నిటికన్న ముఖ్యమైనది. 1946 యం॥ పు బాంకు ఆఫ్ ఇంగ్లండు చట్టంలో ఉన్న క్లాజులే ఇందులో యింయమించి అనుకరించడమైనది. ఈరిజర్వుబాంకు చట్టంలో చేసిన ఇంకో మార్పేమంటే, "క్లైమింగ్" అన్న పదమును తీసివేసి దాని స్థానే "బిదేశ ద్రవ్యం" అన్న పదమును ఉపయోగించుట. రిజర్వు బాంకు చట్టంలోని 40, 41 వ సెక్షనులు యింతకు పూర్వం చేసిన కొన్ని సవరణలను దృష్టిలో ఉంచుకొనీ, అంతర్జాతీయ ద్రవ్యనిధిలో ఇండియాకు ఉన్న సభ్యత్వమును పురస్కరించుకొనీ, ఈ మార్పు చేయడం అయినది. రిజర్వుబాంకు ఇప్పుడు స్టెర్లింగ్ సెక్యూరిటీల ద్వారానే గాకుండా అంతర్జాతీయ ద్రవ్యనిధిలో పాల్గొనుచున్న ఏ యితరదేశాల బుణపత్రములద్వారానైనా లావాదేవీలను సాగించవచ్చును." అనేక కారణములవలన ఈ బిల్లును శాసనసభలోకి ఆఘమేఘాలనూది ఊరికించవలసిరాచ్చిందనీ, యిందు మూలముగా బిల్లురచనలో కొన్ని లోపములు వచ్చినవనీ పీటిని సరిదిద్దుటకై చర్చాక్రమంలో తానే కొన్ని సవరణలను ప్రతిపాదించదలచితిననీ, నియోగీగారు చెప్పిరి. గోవింద దాస్‌గారు మాట్లాడుచూ రిజర్వు బాంకుతోబాటు ఇంపీరియల్ బాంకును కూడా స్వాధీన పరచుకోవలెననీ, ప్రభుత్వం ఇప్పుడు ఇంపీరియల్ బాంకుపు సాయపడుతున్నట్లే, దేశంలోని షెడ్యూల్డ్ బాంకులన్నిటికీ సాయపడవలెననీ, కోరిరి. హుస్సేన్ ఇమామ్‌గారు బిల్లుకు స్వాగ్రవాక్యములు పల్కుచూ, స్టెర్లింగుకూ రూపాయికీ ఉన్నబొత్తు ధర్మసమ్మతమైనది కాదనీ, ఈ రెంటికి ఎంత త్వరగా విడాకులు ఇస్తే అంతమంచిదని చెప్పిరి. 1 పి. 6 పెన్నీలకు ఒక్క రూపాయికి సమానమని 15 ఏళ్లక్రిందట మారకపురేటు నిర్ణయించబడెననీ, ఆరోజే ఇంతకాలం నిలిచి ఉంచటం సబబుగా లేదనీ స్టెర్లింగుతోనూ, ఇతర విదేశ ద్రవ్యమానములతోనూ రూపాయికి ఉండవలసిన మారకపురేటు సంబంధం విషయమై అంత్యనిర్ణయం చేయవలసిన సమయం వచ్చినదనీ, హుస్సేన్ ఇమామ్‌గారు అనిరి.

విశ్వనాథ దాసుగారు బిల్లును శ్లాఘించుచూ, ఇంపీరియల్ బాంకునుకూడా వెంటనే ప్రభుత్వపరం చేయవలెననీ, ఇంపీరియల్ బాంకులోఉన్న యూరోపియ ఉద్యోగుల నందరినీ తొలగించుటకు సత్వరమే చర్యలు చైతన్యవలెననీ కోరిరి.

వ్యవసాయదారులకు సహాయం చేయుటకై రిజర్వుబాంకులో ఒక ప్రత్యేక డిపార్టుమెంటు ఏర్పాటు చేయబడినదనీ, కాని ఇంతవరకు దానిపల్ల ఆశాఖలో పనిచేయుచున్న వుద్యోగులకుతప్ప వైటివారికెవ్వరికీ వుపకారం జరగలేదని చెప్పిరి.

ప్రధానయాజకుడు హిమ్మత్ సింగ్‌గారు వుపన్యసించుచూ, రిజర్వుబాంకు వాటాదార్లకు మొదట్నుంచీ నూరింట 4 వంతులు మాత్రమే లాభం పంచిపెట్టేవారనీ, మిగతాదంతా ప్రభుత్వ ఖజానాకు జమకట్టబడుచున్నదనీ, కాబట్టి బాంకును జాతీయం చేయడంవల్ల ప్రభుత్వమునకు ఆర్థికంగా కలిగే లాభమేమీ లేదనీ చెప్పిరి.

"రిజర్వు బాంకును జాతీయం చేయడం క్లాఘనీయమేగాని దీనివల్ల వ్యాపారులాభాలు మొదలైనవి బబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్తపడవలెను. ప్రభుత్వం మారినప్పుడల్లా రిజర్వుబాంకు తన విధానాన్ని మార్చుకుంటూ, ఏ ఎండికు ఆ గొడుగుపట్టకూడదు. బాంకింగు సంస్థల ప్రతినిధికి కూడా ఒకరికి డైరెక్టర్ల బోర్డులో స్థానం లభించగలదని ఆశించుచున్నాను."

రామనింగం చెట్టియారుగారు ఈ విధంగా ప్రసంగించిరి: "నిజానికి ఇంతవరకు రిజర్వుబాంకువల్ల అటు పారిశ్రామికులకూ సహాయం జరుగలేదు, ఇటు వ్యవసాయదారులకూ లాభం కలుగలేదు. బాంకుకు పుట్టినవని లాగాయతూ ప్రతిచోట ఏదో ఒకవిధంగా సహకార సంస్థలతో పోటీ తనులుతూనే వచ్చింది. మద్రాసులో వ్యవసాయదారులకు సహకార సంస్థలు 20 కోట్లకూ పూ. బాకా ఋణం ఇవ్వగా రిజర్వుబాంకువారు 80 లక్షలు మాత్రమే అప్పుఇచ్చిరి. ఋణం ఇవ్వడానికి అసాధ్యమైనటువంటి, రుష్కర మైనటువంటి షరతులు పెట్టడమే దీనికి కారణం. సహకార సంస్థలకూ ఇతర్వాటి మధ్యన్ని ఇతర సంస్థలకూ డైరెక్టర్ల సంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వాలనని డెట్టిడూర్ గారు సూచించిరి.

కచ్చేసమావేశంలో ఇంపీరియల్ బ్యాంకును జాతీయంచేస్తూ ఒక బిల్లును ప్రవేశపెట్టగలదని ఆశిస్తున్నానని, టి. టి. కృష్ణమాచారిగారు అనిరి.

ప్రొ॥ సిబ్బన్లాల్ సక్సేనాగారు మాట్లాడుతూ, సెంట్రల్ బ్యాంకును ప్రభుత్వపరం చేయుటకు ఈ చర్య ఉపోద్ఘాతం కాగలదని విశ్వసించుచున్నామని, వాటాదార్లకు ఇవ్వదలచిన నష్టపరిహారం మరీ హెచ్చుగా ఉన్నదనీ చెప్పిరి. కె. సంతానంగారు ఉపన్యసించుచూ, రిజర్వు బ్యాంకును జాతీయం చేశారా లేదా అన్నది ప్రధానం కాదనీ, స్టెర్లింగు యొక్కయు, ఇంగ్లండు బాంకుయొక్కయూ ప్రాబల్యమునుండి మన దేశమును విడిపించుటయే ప్రభుత్వంయొక్క ప్రధానకర్తవ్యమనీ చెప్పిరి.

"రిజర్వుబాంకు చట్టంలో మన పూర్వదాస్యదినాలను జ్ఞాపకంచేసే క్లాజులు ఇప్పటికీ అనేకంఉన్నవి. రిజర్వుబ్యాంకి పేరిట ఉండే ఆస్తిపాస్తులలో నూరింట 40 వంతులయినా బంగారం లేదా స్టెర్లింగు సెక్యూరిటీల రూపేణ ఉంచవలెనని చట్టంలో ఒక నిబంధనఉన్నది. ఈ అవమానకరమైన నిబంధనను ఎంతత్వరలో తొలగిస్తే అంత మంచిది. ఇంగ్లండు బాంకుపద్ద మనడబ్బుగాని అమెరికాడబ్బుగాని చిల్లిగవ్వయినా ఉండవలసిన అవసరంలేదు. తన స్వంత సెక్యూరిటీలమీదనే ఇంగ్లండుబాంకు ఆధారపడిఉన్నది. ఆత్మగౌరవంఉన్న ఏ జాతీయబాంకూ ఇతరదేశాల ద్రవ్యంమీద ఆధారపడదు."

నియోగీగారు చర్చకు సమాధానమిచ్చుచూ, రిజర్వుబాంకును జాతీయంచేయడంవల్ల, వ్యాపారంగాని లాభాలుగాని దెబ్బతినవని తాను హామీ ఇవ్వగలననీ, వివిధ వర్గములకు డైరెక్టర్ల సంఘంలో ప్రాతినిధ్యంఇచ్చి రిజర్వుబాంకును ఒక స్వతంత్రసంస్థగా రనవిధానాలను నిర్ణయించుకోనివ్వడమేననీ చెప్పిరి. రిజర్వుబాంకు స్టెర్లింగు సెక్యూరిటీలను తనవద్ద విధిగా అట్టే పెట్టుకోవలసిన నిబంధన సంతానంగారికి అంత బాధ ఎందుకు కలిగించాలో నాకు బోధపడుటలేదు. అంతర్జాతీయద్రవ్యనిధితో సభ్యత్వంఉన్న వివిధ దేశములు- అవి స్వతంత్రదేశాలే అయినప్పటికీ - పరాయిరాజ్యాల ఋణపత్రములను విధిగా కొనవలసి ఉంటుంది. ఇందులో అమర్యాదకరమైన విషయం ఏమీలేదు. జ. సంతానం: "అంతర్జాతీయ ద్రవ్యనిధి నిబంధనావళిలో విదేశ ఋణపత్రములను విధిగా కొనవలెనన్న నిబంధన ఎక్కడైనా ఉన్నదా?" నియోగీగారు:-"అటువంటి నిబంధనలేదు; కాని విదేశఋణపత్రాలు ప్రతిసభ్య దేశం వద్ద ఉంటవని ఆ నిధి అపేక్షించడం సహజం అయితే రిజర్వుబాంకువద్ద ఉండవలసిన స్టెర్లింగు సెక్యూరిటీలకు ఈ విధంగా ఒక కనిష్ఠపరిమితి విధించడం ఎంతవరకు సమంజసమఅన్నది విచారణీయమైన అంశమే. ఈ విషయమును ఉత్తరోత్తరా సావకాశంగా పరిశీలించడం అవుతుంది."

రిజర్వుబ్యాంకు మూలధనమును ప్రభుత్వాధీనము చేయుటే బిల్లు ఉద్దేశమునిరి. మిగతా సవరణలకు శాసనములను చేయవచ్చునని రి. ఇంపీరియల్ బ్యాంకును జాతీయ మొనర్చు విషయమున నాకుపూర్వమున్న ఆర్థిక మంత్రి మార్చి 4 వ తేదీన తెలిపియుండెను. ఈ బ్యాంకుకు ఇతర దేశములందు బ్రాంచి లున్నవి. అందువల్ల జాతీయము చేయుటకు మూడు అన్నిటి విషయములు సక్రమముగా ఆలోచించి విస్పష్ట ప్రతిపాదనలు చేయుటకు కొంతకాలము పట్టును.

అనంతరం బిల్లు తొలి ప్రతివాదనకు సభికులు ఆమోదించిరి. అంతటితో సభ తేపటికి వాయిదాపడెను.

రెండు గంటలసేపు అదనపు చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: పెట్టుకున్న వ్యవహార కార్యక్రమం అంతా సకాలంలో పూర్తికావలెనంటే, అధినివేశ శాసనసభ రోజు ఎప్పుడూ మామూలుకన్న రెండు గంటలసేపు ఎక్కువగా పనిచేయవలెననీ, లేకపోతే సమావేశ దినములను పెంచవలసి వచ్చుననీ, భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధినివేశ శాసనసభలో నేడు ప్రకటించెను.

బిల్లులను పరిశీలించుటకు సభికులకు తగినంత వ్యవధి ఇవ్వబడవలదనీ, అంతుచేత పనిభారంతో వచ్చే రెండురోజులలో అదనపు జాబితాలు ముగిసినప్పుడన్న సమావేశ దినాలను పొడిగించడమే మంచిదనీ, పండిట్ పంజ్రూ నాజీరుద్దీన్ అహ్మద్‌గారలు అనిరి.

డా॥ పట్టాభి సీతారామయ్యగారు ఈ రెండు రోజులలోనే అదనపు పైనంతినిపూ పనిచేసి, వ్యవహారం పూర్తిచేయుదుంచామన్నారు. చివరకు స్పీకరు కలుగజేసుకొని ఈ విషయమును చర్చ నిర్ధారణ చేసుకోవచ్చునని సూచించిరి.

చర్చనీయాంశ ప్రణాళికలో ఏ అంశములపైనా వచ్చేసమావేశములకు వాయిదా వేయుటకు అవకాశం ఉన్నదేమో ప్రభుత్వం ఇవాళ పరిశీలిస్తుందని పండిట్ నెహ్రూగారు చెప్పెను.

ఖైదీల మార్పిడికి పాకిస్థాన్‌తో ఒప్పందం

భారత శాసనసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:

ఖైదీలను నరలాచేసుకోడం విషయమై పాకిస్థాన్‌తో ఇండియా ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికను చట్టబద్ధం చేయుటకు గోపాలస్వామి అయ్యంగారు నిన్న ప్రవేశపెట్టిన ఒకబిల్లును అధినివేశ శాసనసభ నేటి సమావేశంలో ఆమోదించెను.

'ఖైదీలబదిలీ' బిల్లుపై ఆర్. కె. సిద్ధ్వాగారు నేడు చర్చను శ్రద్ధగా సాగించుచూ ఇట్లు ఉపన్యసించిరి:

"పాకిస్థాన్ విషయంలో బిల్లును పశ్చిమ పంజాబుకు మాత్రమే వర్తింపజేసి సింధును ఎందుకు వదిలివేయవలసి వచ్చెనో నాకు బోధపడుటలేదు. అదీగాక ఫలానా ఖైదీ బదిలీకి అంగీకరించుచున్నదీ లేనిదీ ఏ విధంగా నిర్ధారణ చేయవలచినదీకూడా బిల్లులో ఎక్కడా సూచించబడలేదు. ఇటువంటి విషయములలో పాకిస్థాన్ చెప్పే మాటలమీద నమ్మకం ఉంచి ప్రయోజనంలేదు. ఇకపోతే, ఉభయత్రా బదిలీ అయే ఖైదీలసంఖ్య సరిసమానంగా ఉండేట్లు చూడవలెను."

హెచ్. వి. కామత్‌గారు మాట్లాడుచూ, ఇండియా పాకిస్థాన్ల మధ్య అప్రకటితయుద్ధం సాగుచూ ఉన్నది కాబట్టి ఉభయ అధినివేశములలోని ఖైదీలనూ యుద్ధ ఖైదీలుగా పరిగణించవలెనని సూచించిరి. పాకిస్థాన్ యీ ఒడంబడికను సరవేళ్ళనన్నా సమ్మక్త చేయిటేఅని కామత్‌గారు ప్రశ్నించిరి. యీ ఒడంబడికకంటె డా॥ ఖాన్‌సాహెబ్‌నూ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌నూ పాకిస్థాన్ నుండి ఇండియాకు రప్పించేమార్గం చూడవలెనని కామత్‌గారు ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసిరి. సిబ్బన్లాల్ సక్సేనాగారు వుపన్యసించుచూ, హింసా సిక్కు ఖైదీలను ఇండియాకు బదిలీచేయించడంతో ప్రభుత్వం సంతృప్తిపడి ఊరుకోరాదనీ, పాకిస్థాన్ విధించిన శిక్షలను రద్దుచేసి, జీవితంలో తిరిగి ఒక సూతనాధ్యాయమును ప్రారంభించుటకు ఖైదీలకు ఒక సువర్ణకాశమును కలుగజేయవలెననీ, ప్రభుత్వమును అర్థించిరి. తూర్పు పాకిస్థాన్ ఖైదీలకు కూడా ఈ బిల్లును వర్తింపజేయవలెనని సక్సేనాగారు కోరిరి. ఈ ఒడంబడికక్రింద ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారినీ, డా॥ ఖాన్‌సాహెబ్‌నూ పాకిస్థాన్‌నుండి ఇండియాకు బదిలీ చేయించవలెనని కామత్‌గారు చేసిన సూచన శోచనీయంగా ఉన్నదనీ, ఖాన్ సోదరులవంటి ఉదార దేశభక్తులు ప్రస్తుత పరిస్థితిలో తమ స్వదేశమును పరిత్యజించి వస్తారనుకోడం పొరపాటనీ, పాకిస్థాన్ స్వరూప స్వభావములనే మార్చివేయగల ఒక మహత్తర్యమును వారిద్దరు కొరావాసములోనుండి నడుపుచున్నారనీ, సక్సేనాగారు అనిరి.

చర్చకు సమాధానమిచ్చుచూ గోపాలస్వామి అయ్యంగారు ఇట్లు ప్రసంగించిరి: "ఖైదీలు బదిలీకి ఒప్పుకొనుచున్నదీ లేనిదీ ఏవిధంగా తెలుసుకుంటారని సిద్ధ్వాగారు ప్రశ్నించిరి. జనమానంలగిలిన సందర్భాలలో ఇండియాప్రభుత్వం తన ఏజెంట్ల ద్వారా స్వయంగా దర్యాప్తుజరిపించి ఖైదీల ఇష్టానిష్టాలను ప్రత్యక్షంగా వారి నోటిద్వారానే తెలుసుకోగలరు. కొంతమంది ముస్లిమేతర ఖైదీలు సింధునుండి రాగోరుటలేదని సెండుంగోజల క్రితం పాకిస్థాన్ ప్రభుత్వంద్వారా ఇండియా ప్రభుత్వమునకు వార్తవచ్చినది. ఇండియాకు ఆ ఖైదీలు రాగోరుట లేదన్నమాట ఎంతవరకు సత్యమో విచారించవలసిందని, భారతప్రభుత్వం వెంటనే కరాచీలోఉన్న ఇండియాగా హైకమీషనరుకు ఆదేశం పంపినది. ప్రభుత్వం ఇటువంటి విషయములలో తగిన జాగరూకతతో మసలుకొనుచున్న పనినిరూపించుటకు ఈ దాకాణం నాలు నమస్కరిస్తాను. ఇప్పుడు అవసరమైనప్పుడు ఏ ప్రాంతమునైనా పర్యటింపజేయవచ్చును."

బదిలీఅయిన ఖైదీల శిక్షలను రద్దుచేయవలెనన్న ప్రతిపాదనగూర్చి ప్రస్తావించుచూ, ప్రభుత్వం అవసరమైన చేసులను అన్నిటినీ పునస్సమీక్ష చేస్తుందని గోపాలస్వామి అయ్యంగారు హామీఇచ్చిరి. పాకిస్థాన్ చెరసాలలనుండి మనకు కావలసిన ఖైదీలందరూ సరుగా అయేటట్లు ప్రభుత్వం తన జాగ్రత్త వహించగలదని, గోపాలస్వామి అయ్యంగారు చెప్పిరి.

బిల్లు కొన్ని స్వల్ప సవరణలతో ఆమోదింపబడెను.

దేవదాసుగాంధినిసాక్షిగా విలువవలెనని గాడ్సే దరఖాస్తు

అంబాలా ఫిర్జీ, సెప్టెంబరు 2: భారతదేశపు జాతిపితగా పేరుగాంచిన మహాత్మా గాంధీ హత్యకు పాల్పడిన నాథూరామ్ వినాయక్ గాడ్సే నిర్దోషియని వాదించాలంటే దేవదాసుగాంధిని సాక్షిగా పిలవవలసినదిగా కోర్టువారు తమకు ఆదేశించవలసినదని నాథూరామ్ గాడ్సే విజ్ఞప్తి చేసుకొన్నాడు. కోర్టువారు ఈ నిర్ణయమును తరువాత చెప్పెదమనిరి.

ఆర్థికదుస్థితి పరిష్కారానికి పారిశ్రామికవేత్తల సలహాలు

మొత్తం 6 నివేదికలసారాంశప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: ఇండియా ఆర్థిక వ్యవస్థను తల్లక్రిందులు చేస్తున్న ద్రవ్యోల్బణ ప్రమాదమును తొలగించుటకు, కొన్ని కొన్ని సలహాలను ఇచ్చుచు పంపబడిన ఆరు నివేదికల సారాంశమును కేంద్ర ప్రభుత్వము నేడు ప్రకటించినది.

9 మంది ఆర్థిక శాస్త్రవేత్తలు, భారత ప్రభుత్వపు ఆర్థికవేత్తలు, కార్మిక నాయకులు, బ్యాంకిదారులు, పారిశ్రామికులు, ఆచార్య రంగా, వైప్రకాశ నారాయణ గార్లు ఈ నివేదికలను పంపిరి.

అన్నిటికంటే చివర అందిన పారిశ్రామికుల సలహాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

(1) పెట్టుబడులపై వచ్చిన లాభములపై ప్రభుత్వం విధించిన పన్నులను తక్షణమే రద్దుచేయవలెను. ఈ పన్ను పారిశ్రామికుల వ్యాపారఉత్సాహమునకు భంగకరంగా ఉన్నది.

(2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల బడ్జెట్‌లలోని తారతమ్యాలను సాధ్యమైనంత వరకూ తగ్గించవలెను. రక్షణశాఖల పునరావాసం, కాశ్మీర్‌యుద్ధం మున్నగు వానికోసం జరిగే అధిక వ్యయమును మామూలు ఆదాయములనుండి కాక, ఋణములద్వారా సంపాదించవలెను.

(3) కేంద్ర ఆదాయము నెక్కువ చేసి టందుకు గాను, విలాసవస్తువులపై పన్నులు వేసి, రైల్వే, ఓడ, విమాన ప్రయాణ చార్జీలనుకూడా క్రమంగా హెచ్చించవలెను.

(4) ప్రభుత్వం వీలైనంత తన ఖర్చును అతిత్వరలో తగ్గించుకోవలెను.

(5) పన్ను వసూలుచేయు పద్ధతులను కఠినంగా అమలు జరుపవలెను. ప్రాంతబకాయిలను రాబట్టుకోవలెను.

(6) ప్రత్యేక శాఖలపై క్రొత్తగా ఖర్చులేమీ ఇప్పట్లో చేయకూడదు.

(7) చాలాకాలము గడిచిన తరువాత ఆదాయమును ఎక్కువచేసే ప్రాజెక్టులను మానివేయ నక్కరలేదుకాని, క్రొత్తగా ప్రారంభింపబడే ప్రాజెక్టులపై ఖర్చును మాత్రం బాగా తగ్గించివేయవలెను.

(8) మద్యనిషేధ విధానం మంచిదైనదే కావచ్చు గాని, రాష్ట్ర ప్రభుత్వముల బడ్జెట్ కొరతలు భర్తీకావలెనంటే మద్యనిషేధమును కొంచెం ఆలస్యం చేయవలెను.

పారిశ్రామికుల నివేదిక ఇంకా ఈవిధంగా సలహా ఇచ్చుచున్నది.

(డి) ప్రత్తి పరిశ్రమవంటి పరిశ్రమలలో మూడవషిఫ్టును పెట్టుట అవసరము.

(10) యంత్రసామగ్రి చెడిపోవుటం దును గనుక, వాటిని బాగుపరచుటకు లాభములలో కొంత వేసేముదరా ఇవ్వవలెను. దీనివలన ప్రస్తుత పరిశ్రమలభివృద్ధిఅయి, క్రొత్తవాటికికూడ అవకాశం లభించును. క్రొత్తపరిశ్రమల విషయంలో మొదటి 5 ఏళ్ళ వరకూ ఆదాయపుపన్ను విధించకూడదు.

(11) ప్రజా విశ్వాసమును పునరుద్ధరించుటకు ప్రభుత్వము తన పారిశ్రామికవిధానిని స్పష్టీకరించవలెను. పదేళ్లతర్వాత ముఖ్య పరిశ్రమలను జాతీయమొనర్చుతామని ప్రభుత్వంచేసిన ప్రకటనను రద్దు చేయవలెను.

(12) కార్మికుల దగ్గర, రైతుల దగ్గర పోగుపడి ఉన్న అదనపు ధనాన్ని ప్రభుత్వ ఋణపత్రాలను కొనిపించి చెలామణీలో నుండి ఉపసంహరించవలెను.

(13) బ్యాంకులు అప్పులిచ్చే వడ్డీరేట్లను పెంచటంకానీ, ఎక్కువ వడ్డీతో క్రొత్త ఋణాలను ప్రభుత్వం చేయటంకానీ చేయనక్కర లేదు.

(14) 3 నెలలనుండి ఏడాదివరకు చెల్లుబడిఅయే ప్రభుత్వం హుండీలను కొనిపించవలెను.

(15) సరుకులధరలను అదుపులో ఉంచటానికి అవసరమైతే ప్రభుత్వం ఆ ప్రాంతంలో భూతాపద్దతిని సంకుచితం చేయవలెను.

(16) కరెన్సీనోట్ల విలువను తగ్గించటం లేదనీ, 100 రూపాయల నోట్లను రద్దు చేయటం లేదనీ, బ్యాంకులలో ధనాన్ని అరికట్టి ఉంచటం జరగదనీ ప్రభుత్వం హామీ ఇవ్వవలెను.

(17) ప్రజలకు నిజంగా అవసరమైన ఆహారపదార్థాలు, కిరసనాయిలు మొదలైనవాటినీ, పరిశ్రమలకు అవసరమైన యంత్రపరికరాలు, ఉక్కు కొరతగా ఉండే ఖనిజాలు మొదలైనవాటినీ, సులభంగా దిగుమతి చేయటానికి సౌకర్యాలు కల్పించవలెను.

(18) ప్రభుత్వం వివిధ వివరాలను సంఖ్యలరూపంలో (స్టాటిస్టిక్స్) సేకరించవలెను.

(19) ఆర్థికవిధానంలో మిగిలిన శాఖలన్నిటినీ సమన్వయం చేయటానికి కేంద్రమంత్రులతో ప్రధాని ఆధ్వర్యాన ఒక కమిటీని ఏర్పరచవలెను. దీనికి ఒక స్థాయి సలహాసంఘం ఉండవలెను.

ఆర్థికవేత్తల సూచన

ఈ పరిస్థితులను చక్కచేయవలెనంటే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలన్నీ తగిన చర్యలీసుకోవలెనని ఆర్థికవేత్తలు తమ నివేదికలో సూచించినారు. ద్రవ్యోల్బణ నివారణకై లోగడ తాము సూచించిన పద్ధతులను అమలుపరుస్తూ ఒక సప్లిమెంటరీ బడ్జెటును ప్రవేశపెట్టమనీ, రాష్ట్రాలకిచ్చే గ్రాంటులను తగ్గించమనీ వీరు కేంద్ర ప్రభుత్వానికి సూచించినారు. ప్రభుత్వ ఋణ సమస్య ఇంత చిక్కుగా ఉండటంవల్ల మోసగాళ్లు కొందరు ఒక రకమైన క్రెడిట్ మార్కెట్ నీడలను కొత్త కరెన్సీ నోట్లను అమ్మి చాలా డబ్బు సంపాదించారు.

డా॥ బెనెష్

ప్రాగ్, సెప్టెంబర్ 3: జకోస్లవేకియా మాజీ అధ్యక్షుడు డా॥ బెనెష్ శేషదశితి ఈవేళ మరింత విషమమైనది. ఆయన శరీరంలో ప్రాణం ఇంకా గుటగుట్లాడుతున్నది. భార్య, బిడ్డలు అంతా ఆయన పడకదగ్గరే కాచుకుని ఉన్నారు.

శరణార్థులకు భూములు

భారత పార్లమెంటులో బిల్లు ప్రతిపాదనము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: శరణార్థుల పునరావాసమునకై శీఘ్రముగా భూములు సంపాదించు అధికార మొసంగు బిల్లు నొకదానిని పునర్వర్గణ శాఖ మంత్రి శ్రీ మోహన్‌లాల్ సాక్సేనా గారు పార్లమెంటులో నేడు ప్రవేశపెట్టిరి. తమ భూములు గోల్పోయినవారై పాకిస్థానునుండి బహుళ సంఖ్యాకులుగా ప్రజలు భారతయూనియనుకు వచ్చుటచేత, శరణార్థుల పునర్వర్గణ నిమిత్తమై శీఘ్రముగా పరస మైన ధరకు భూములు సంపాదించు అధికారము ప్రభుత్వమువారి కుండుట అత్యవసరమయ్యెనని బిల్లుఉద్దేశ్యములను, కారణములను వివరించు ప్రకటన తెలుపుచున్నది. ఇందుకుగాను ఒక ఆర్డినెన్సు జారీచేయబడెనని, ఇరప్పటికి శరణార్థులకు స్థిరముగా పునరావాసములు కల్పించుటకై ప్రభుత్వమువారు భూములు సంపాదింప వీలుపుటకుగాను ఈ బిల్లు ప్రతిపాదింపబడుచుండెనని బిల్లుకారణములు, ఉద్దేశ్యములు వివరించు ప్రకటన తెలుపుచున్నది.

కొన్ని సందర్భములలో పేటెంట్ల కాలపరిమితిని హెచ్చించు మరియొక బిల్లును పరిశ్రమల, సప్లయిశాఖ మంత్రి డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు ప్రతిపాదించిరి. (ఆ. ప్రె.)

బెర్లిన్ సమస్య

సంప్రదింపులలో బిగువు

బెర్లిన్, సెప్టెంబర్ 2: జర్మనీ ఆక్రమణ రాజ్యాల మిలిటరీ గవర్నర్లు నలుగురూ తిరిగి ఈ వేళ సమావేశమై ఒక గంట 45 నిమిషాల సేపు బెర్లిన్‌కు ఒకేకరెన్సీని నెలకొల్పే విషయమై చర్చలు జరిపిరి. సంప్రదింపులలో బిగువు కనిపిస్తున్నదని అమెరికన్ వర్గములు తెలియ జేసిరి. బెర్లిన్ కరెన్సీపై నాలుగు రాజ్యాల అధికారమనగా, సోవియట్ ప్రాంతంలో నోట్లు జారీ చేసే బాధ్యతను 4 రాజ్యాలవారు సంధానకోద్యోగులను నియమించుటమే అని రష్యన్లు అభిప్రాయపడుతున్నారని వెల్లడియగుచున్నది. నగరంలో ద్రవ్య చెలామణీ మొదలైన విషయాలలో ఈ నలుగురు అధికారుల సంఘానికి రష్యా అధికారం అప్పగిస్తుందేమో కాని సోవియట్ ప్రాంతపు 'మార్కు' నోటును ముద్రించటం విషయమై వీరికి అధికారం ఇవ్వటం అనుమానాస్పదమేనని తెలుస్తున్నది.

కరెన్సీ విషయమై పశ్చిమరాజ్యాలు ఇచ్చే సౌకర్యాలకు ప్రతిఫలంగా రష్యా, పశ్చిమజర్మన

చక్కగా దువ్విన అందమైన జుట్టు.

"జేముస్ పోమేడ్" పురుషులు తలదువ్వుకొనేందుకు వాడే మెరుగు. జుట్టు ఎప్పుడును, జిడ్డుగాను, జగురువలె అంటుకుంటూను ఉండకుండా రోజంతా, చక్కగా దువ్వుకొన్నట్లు ఉంటుంది.

జేముస్ పెర్ఫ్యూమరీ కంపెనీ
మదరాసు.

నిలో, సింగపూరు, బర్మాలలో సోల్ ఏజంట్లు కావలెను.

రాళ్లు అమర్చిన రిస్టువాచి రు 20/8

స్విస్‌మేడ్. సరిగా టైంహాపును. ప్రతీది 3 ఏళ్ల గ్యారంటీ. గుండ్రం లేక చతురం క్రోమియం కేసు రు. 20/8 మేలిరకం రు. 25/- బల్లపరుపు ఆకారం క్రోమియం కెసు రు. 30/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 55/- 15 రాళ్ల క్రోం కేసు రు. 38/- 15 రాళ్ల రోల్డుగోల్డు రు. 75/- రెక్టాంగ్యులర్, వంపుగలది లేక టూను ఆకారము క్రోమియం కేసు రు. 42/- మేలిరకం రు. 45/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 60/- రోల్డుగోల్డు 15 రాళ్లు రు. 80/- అలారం టైంపీసు: దర రు. 18/-, రు. 22/- పెద్దసైజు రు. 25/- పోస్టేజి ఉచితము. ఏరెండు కొనువారికైనా పోస్టేజి ఉచితము

H. DAVID & CO.,
Post Box No. 11424. CALCUTTA

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనండి

రంగుతో కాదు, మా ఆయుర్వేదీయ వరిమళ తైలము మీ తెల్లజుట్టును, స్వాభావికమైన నల్లదనముగలదిగా జేసి, మరల ఎన్నటికి తెల్లపడకుండచేయును, మెదడు దౌర్బల్యము, చికాకు తలనొప్పి-మున్నగు వానిని కుదుర్చును. దృష్టి పాటవమును పెంపొందించును, నస్యకరము లేనివో. మీ రొమ్ము వాపును చేయుంకు పూచీ కొద్దిగా నెరసినచో రెండు రు 2-8-0 ఇంకనూ యెక్కువగా నెరిస్తే 3-8-0. అంత నెరిస్తే 5-0-0

L. N. GUPTA PHARMACY
No. 55 P. O. Nawadah (Gaya)

ఒరిస్సా, నైజామ్ రాష్ట్రము మినహా ఆంధ్రదేశాలు. తమిళనాడులకు ఏజెంట్లు:

నీతారామ జనరల్ స్టోర్సు,
రంపురం, పిఠాపురం, రాజమండ్రి, కుడుపు.

Edited, Printed & Published by
S.Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7. Thambu Chetty St Madras

ప్రభుత్వం తలపెట్టిన మూడు నౌకాసంస్థలు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: భారత ప్రభుత్వం తమ స్వంత ఖాతాలో అమెరికా నౌకా నాల్గు నౌకలు కొనడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ ప్రయత్నాలు అమెరికాలోని భారత రాయబారి ద్వారా జరుగుతున్నవి. భారత ప్రభుత్వం మూడు వాణిజ్య నౌకాసంస్థలను దేశంలో నిర్మించదలచింది: వీటి స్థాపన పూర్తిగాక పూర్వమే నౌకల కొనుగోలుకు ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఉత్తరోత్తరా ఈ నాల్గు నౌకలనూ "షిప్పింగ్ కార్పొరేషన్ల"కు బదిలీచేయడమవుతుంది. ఇండియా పర్షియన్ సింధు శాఖ—ఈజిప్టు, ఇండియా చైనా జపాన్, ఇండియా ఆస్ట్రేలియా, ఇండియా దక్షిణ ఆఫ్రికా, ఇండియా బ్రిటను ఇండియా ఉత్తర దక్షిణ అమెరికా మార్గాలలో ఈ మూడు సంస్థలకు చెందిన నౌకలు వ్యాపారం సాగించగలవు. 10 కోట్ల రూపాయల మూలధనంతో ఈ మూడు సంస్థలనూ ప్రారంభిస్తారు. ఇందులో ప్రతి ఒక్క సంస్థలోనూ ప్రభుత్వపువాటా నూరింట 51 వంతులు వుండగలదు; మేనేజింగు ఏజెంట్లకు 26 పాళ్లు, ప్రజలకు 23 పాళ్లు వాటాలు వుంటవి. మొదట పదిహేను సంవత్సరాల పాటు మేనేజింగ్ ఏజెంట్లకు నిర్వహణాధికారం లభ్యమవుతుంది; అవసరమైతే తర్వాత యీ కాలపరిమితిని 20 ఏళ్లకు పెంచవచ్చు. వీటి బోర్డులో 16 మంది డైరెక్టర్లు వుంటారు. వీరిలో ఆరుగురిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది; ముగ్గురిని మేనేజింగు ఏజెంట్లు నియమించుకుంటారు. ఇద్దరు షేర్‌హోల్డర్ల ప్రతినిధులు. వార్షిక లాభాలలో కొంత పరిమితివరకు నూటికి 10 వంతులు మాత్రమే మేనేజింగు ఏజెంట్లు దీసుకుంటారు. ఆ పరిమితి మీరిన లాభాలుంటే ఆపైబడిన దానిలో నూరింట 75 వంతులు మాత్రమే వారు తీసుకోవచ్చు. మొదటి పదేళ్ళ నష్టానికి ప్రభుత్వం పూచీ పడుతుంది. ఉత్తరోత్తరా వచ్చే లాభాలలో ఈ నష్టం కింద చెల్లించిన డబ్బును ప్రభుత్వం రాబట్టుకోవచ్చు. ఈ నౌకా సంస్థలలో మొదటిది 1948 లోనే స్థాపితం కాగలదు.

విదేశీ నౌకల కొనుగోలుకు భారతప్రభుత్వ ప్రయత్నాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: విదేశాలలో వ్యాపార నౌకల కొనుగోలుకు భారత ప్రభుత్వం మొదట అమెరికాలో మూడు లేక నాల్గు నౌకలనుకొని, వాటిని ఉత్తరోత్తరా ఏర్పడే మూడు నౌకా సంస్థలకు బదిలీ చేయవచ్చు. ఈ మూడు నౌకా సంస్థలలో ఒకదాని పేరు "ఇండియా ఈస్టర్న్ ఓవర్‌సీస్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్." ఈ సంవత్సరాంతం లోపుగానే దీని స్థాపన జరగవచ్చు.

పాకిస్థానులో బియ్యం కరువు

కరాచి, ఆగస్టు 31: సింధు, ప. పంజాబులందు వరదలవల్ల పాకిస్థానులో బియ్యంకరువు రాగలదని ఎంచి పాకిస్థాను ప్రభుత్వంవారు సంయుక్తరాజ్యాల సంఘ దిగుమతులు కోరుటకై ప్రతినిధిని పంపదలచుచున్నారు. (అ. ప్రె.)

ద. వి. జిల్లా రైతుకాంగ్రెస్ సేవకుల సమావేశం

అనకాపల్లి, ఆగస్టు 31: దక్షిణ విశాఖ జిల్లా రైతుకాంగ్రెస్ సేవకుల సమావేశం శ్రీ లక్కల పెదసింహాచలంగారి అధ్యక్షతను మొన్న యిక్కడ జరిగెను. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, జమీన్‌రైతు, కార్యవర్గముల సభ్యులు యీ నెల 17 న చెన్నపురిలో సమావేశమై జమీందారీ, యీనాం రద్దుబిలు విషయమై చేసిన తీర్మానమును సమీక్షించి, రాష్ట్రకాంగ్రెస్‌వారు నిర్ణయించిన ప్రకారం నిరసనదినోత్సవమును తాలూకా, గ్రామ, కాంగ్రెస్, రైతుకాంగ్రెస్ సంఘాలు జరుపవలసినదని కోరుచూ తీర్మానించిరి.

చెర్లలో తపాలా ఆఫీసు ఏర్పాట్లు

భద్రాచలం, ఆగస్టు 30: నూగూరు తాలూకా చెర్ల గ్రామంలో యీ నెల 25 తపాలాఆఫీసు ఏర్పాటు చేయబడెను. ఏలూరు డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు ఎ. సీతారామారావుగారు ప్రారంభోత్సవం జరిపిరి. ఎం. అప్పారావుగారు పోస్టుమాస్టరుగా నియమింపబడిరి.

ప్రాజక్టు భూములు

తుంగభద్రప్రాజక్టు భూముల లాభసాటి వ్యాపార నిషేధచట్టం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఉంచుకోదగ్గ విస్తీర్ణం గరిష్ట ప్రమాణం రు 25 నెన్నను ప్రకారం 50 ఎకరాలు నిర్ణయించబడింది. దీనికి సంబంధించిన నిబంధనలు యీ వారం గజిటులో ప్రకటించబడినవి.

ఇండ్ల అద్దెల చట్టం క్రింద కేసు

స్మాల్ కాజు కోర్టు చీఫ్ జడ్జి తీర్పు రద్దుచేయుటకు ఉత్తర్వు

చెన్నపట్నం, సెప్టెంబర్ 2: మదరాసు యిండ్ల అద్దెల కంట్రోల్ చట్టము క్రింద స్మాలుకాజు కోర్టు చీఫ్ జడ్జి ఎదుట జరిగిన దావా వ్యవహారమును రద్దుచేయుటకు సర్టియోరారిట్ మంజూరుచే యవలెనని కోరిన దరఖాస్తును యీ దినం ప్రధాన న్యా॥ రాజమన్నార్, న్యా॥ సత్యనారాయణరావుగార్లు అనుమతించుచూ తీర్పునొసగిరి.

ఒక యింటి యజమాని తన యింట్లో నుండిన అద్దెదారుడు ఉభయులూ అంగీకరించిన తేదీలోగా అద్దెను ఇవ్వడంగాని పంపడంగాని చేయలేదను కారణంతో ఆ కాపురస్తుని యింట్లోనుండి తొలగించవలసినదిగా రెంట్ కంట్రోలరువద్ద దావాబాధ్యులుచేసెను. కాపురస్థుడు బాడుగను చెక్ మూలమున పంపెననిన్నీ యింటి యజమాని దానిని అందుకోలేదనిన్నీ అందువల్ల అద్దెదారుడు అద్దెబాకీ పడలేదని రెంట్ కంట్రోలరు తెలుపుచూ యింటి యజమాని దరఖాస్తును త్రోసివేసెను. ఏదో నెపం మీద కాపురస్థుని తొలగించుటకు యింటి యజమాని యీవిధంగా దరఖాస్తు దాఖలు చేసెననికూడా కంట్రోలరు అభిప్రాయం తెలిపెను.

ఆపైని యింటి యజమాని స్మాల్ కాజుకోర్టు చీఫ్ జడ్జికి అపీల్ చేయగా అద్దెదారుడు అంగీకరించిన విధమున యజమాని కిష్టంగా బాడుగను చెల్లించ లేదని నిర్ణయమిస్తూ కాపురస్థుని యింట్లోనుండి తొలగించుటకు ఉత్తరవొసగిరి. ఈవిషయమై హైకోర్టు వారికి అపీలుచేయగా ప్రధాన న్యాయమూర్తి రాజమన్నార్, న్యా॥ సత్యనారాయణగార్లు దావావిషయములనువిచారణచేసి బాడుగదారుడు తన అద్దెను సక్రమంగానేఅందజేసినట్లు ఎంచకలసి యున్నదని నిర్ణయించి స్మాల్ కాజు కోర్టు చీఫ్ జడ్జి తీర్పును రద్దుచేయుటకు రిట్ సుంజారుచేసిరి.

ప్రజాశాంతి రక్షణచట్టం క్రింద నిర్బంధితులు

17 దరఖాస్తులు త్రోసి వేయబడ్డవి

చెన్నపట్నం, సెప్టెంబరు 2: మదరాసు హైకోర్టులో న్యా. గోవిందమీనన్ న్యాయమూర్తిగార్లు ప్రజాశాంతి రక్షణచట్టం క్రింద నిర్బంధితుల తరఫున దాఖలైన హెబియస్ కార్పస్ దరఖాస్తులలో 17 దరఖాస్తులను నిన్న విచారణచేసి త్రోసివేసిరి. ఒక దరఖాస్తులోమాత్రం ప్రభుత్వం కౌంటరు దాఖలుచేయుటకు వ్యవధి నివ్వడమైనది.

శ్రీ చంద్రారెడ్డి (నెల్లూరు తాలూకా) అను నిర్బంధితుని దరఖాస్తు మొదట విచారణకు వచ్చెను. ఈ చంద్రారెడ్డి నెల్లూరు జిల్లాలో మద్యనిషేధము అమలుపరుపబడిన మీదట ఒక పోలీసు ఉద్యోగి త్రాగియుండిన విషయమై పై ఉద్యోగికి ఫిర్యాదు చేసినందుకు ఫలితముగా డిటెన్యూగానుంచబడెనని శ్రీ పి. కె. పిళ్లగారు వాదనలో తెలిపిరి. ఈఆరోపణకు సమాధానం తెలుపు నిమిత్తం కేసు 13-వ తేదీకి వాయిదా వేయబడెను.

ఆపైని ఏలూరులో బైసికిళ్ల అంగడి యజమాని డి. మాణిక్యాలరావు, కే. నరసింహన్ (సంద్యాల్) తిప్పారెడ్డి (కర్నూలు) యస్. సోమన్న (కర్నూలు) హెబియస్ కార్పస్ దరఖాస్తులను న్యాయమూర్తులు విని ప్రభుత్వంవారు పైవారిని నిర్బంధించుటకై తెలిపియుండే కారణములు సహేతుకములుగానే ఉన్నవని దరఖాస్తులను నిరాకరించిరి.

సంస్కృత వక్తృత్వపు పోటీలు

సెప్టెంబర్ 6 నాటి మధ్యాహ్నము 3 గంటలకు మైలాపూరులోని సంస్కృత కళాశాలలో మహామహోపాధ్యాయ కప్పుస్వామిశాస్త్రి సంస్కృత వక్తృత్వపు పోటీలు జరుగును. పోటీలలో పాల్గొనదలచినవారు ఆనాడు మధ్యాహ్నం 2 గంటలకే కాలేజికి రావలెనని చెన్నపురి సంస్కృత పరిషత్కార్యదర్శి వ్రాయుచున్నాడు.

లంచమివ్వ ప్రయత్నించినందులకై అరెస్టు

చెన్నపట్నం, సెప్టెంబర్ 1: నిన్న, లడక్ అను బొంబాయి వర్తకుడు, శివకాశినుంచి బొంబాయికి ఒక రవాణా పర్మిట్‌ను సంపాదించుటకై పబ్లిక్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ శక్రటరీకి రూ 30 లంచమివ్వ చూపెను. అతనిని పోలీసులు అరెస్టుచేసిరి.

జీరో రూట్ బస్సులు

చెన్నపట్నం, సెప్టెంబర్ 1:—నేటి నుంచి నగరములో జీరో రూట్ బస్సులు నడుచుచున్నవి. ఈ బస్సులు ఉదయము 7 నుంచి, 9-30 వరకు, సాయంత్రము 4 నుండి 7-30 వరకు, మౌంట్‌రోడ్, సెంట్రల్‌స్టేషన్, పూనమల్లి హైరోడ్, గాంధి ఇర్విన్ రోడ్, స్టెర్లింగ్ రోడ్, మౌంట్‌రోడ్‌లద్వారా నడచును.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

లండన్ రాజకీయ వర్గాల ఊహ

లండన్, సెప్టెంబరు 1: కామన్వెల్తు రాజ్య ప్రధానుల సమావేశం లండన్‌లో అక్టోబరు 2-వ వారంలో- వీలైతే, అక్టోబరు 11-వ తేదీ సోమవారంవాడు- ప్రారంభమగుందని తెలుస్తున్నది. ఇప్పటి వరకు జరిగిన ఇలాంటి సమావేశాలన్నటిలోనూ ఇది అతి ప్రమాధానమైన సమావేశమని రాజకీయవర్గాల అభిప్రాయం. ఇందులో చర్చలు బహిరంగంగా గాక అంతరంగికంగా జరగగలవని కూడా వదంటున్నారు. ఈ సమావేశ వివరాలను ఇందులో పాల్గొనే ప్రధానులు, ఇతర నాయకులు తమతమ ప్రభుత్వాలకు ప్రత్యేక నివేదికల ద్వారా తెలియ జేస్తారు. అవసర మయే పక్షాన వారు తమతమ పార్లమెంటులకు సైతం నివేదించుకొనవచ్చును.

కామన్వెల్తు రాజ్యాలకు చెందిన ఈ క్రింది నాయకులు సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది: (1) భారతప్రధాని నెహ్రూ (2) పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ (3) న్యూజీలెండు ప్రధాని పీటరు ఫ్రేజర్ (4) ఆస్ట్రేలియా విదేశ మంత్రి డా॥బర్ట్ ఇహెర్ట్ (ప్రధాని వాస్లి తరఫున) (5) దక్షిణాఫ్రికా ప్రధాని మలాన్ బీజరు కాజాలనందున ఆయన ప్రతినిధి (6) సింహళద్వీప ప్రధాని సేనానాయకేకూడా హాజరుకావచ్చు (7) దక్షిణ రోడీషియా, ఐర్లెండుల ప్రతినిధులుకూడా రావచ్చు.

బ్రిటిషుప్రధాని అట్లీ, కామన్వెల్తు వ్యవహారాల శాఖామంత్రి నోయెల్ బేకర్ విదేశమంత్రి ఎర్నెస్టు బెవిన్, ఖజానా శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్, రక్షణ మంత్రి ఏ. వి. అలెగ్జాండర్ వ్యాపార శాఖామంత్రి హెరాల్డ్ విల్సన్ వీరు బ్రిటిషుప్రభుత్వం తరఫున చర్చలలో పాల్గొంటారు.

ఏయే అంశాలను ఈ సమావేశంలో చర్చించవలసిందీ కామన్వెల్తు రాజ్యాలతో బ్రిటిషుప్రభుత్వం ముందుగా సంప్రతించే వున్నది, ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వున్నవి.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం పదిరోజులుగాని పక్షంరోజులుగాని జరగవచ్చు. దూరప్రాచ్య నూతన అధినివేశాలైన ఇండియా, పాకిస్థాన్, సింహళ ప్రభుత్వాలు పాల్గొనే ప్రథమ కామన్వెల్తు రాజ్య సమావేశం ఇదే. ఈ సభ కార్యక్రమాన్ని ముందుగా ప్రకటించడం జరగదు, సమావేశధోరణిపై అధికారవర్తమాన మేదీ లభ్యంకాదు.

కామన్వెల్తు రాజ్యాల ఆర్థికపరిస్థితులు కామన్వెల్తు రాజ్యాలకు సంబంధించినంత వరకు యూరప్‌ఖండ పునరుద్ధరణ సమస్యలను, బెర్లిన్‌నగర పరిస్థితి, బర్మా, మలయా, ఆంటార్కిటిక్ పరిస్థితులను, రక్షణ సమస్యలపై కామన్వెల్తురాజ్యాల సమస్యలు చర్చకు రాగలవని భావించవచ్చు.

ఆసుపత్రి పనివారల కోర్కెలు

చెన్నపట్నం, సెప్టెంబర్ 1: ప్రభుత్వ ఆసుపత్రుల పనివారలు పకీరిసామిపిళ్లై, సీతారాం నాయుడుగార్ల నాయకత్వము క్రింద, మొన్న ఆరోగ్యశాఖామంత్రి శ్రీ షెట్టిని కలిసికొని ఈ క్రింది కోర్కెలను విచారింపకోరిరి: కనీ-జీతము రూ. 22-8-0 గా నిర్ణయింపబడవలెను. పని చేయు కాలమును 8 గంటలకు పరిమితము చేయవలెను. సేవాకాల పరిమితినిబట్టి ఇంక్రిమెంట్లు నివ్వవలెను. అంటు వ్యాధుల ఆసుపత్రులలో పిచ్చి ఆసుపత్రులలో పని చేయువారలకు ప్రత్యేక భత్యముల నివ్వవలెను. మాజీ సైనికులకు ఉద్యోగములను చూపుటకై, ఉన్న సిబ్బందినుండి ఎవ్వరిని తొలగింపరాదు. ఈ కోర్కెలను సెప్టెంబరు 10 లోగా విచారింపవలెను.

మంత్రిగారు సావధానముగా విని, సాధ్యమైన మేలును చేతునని యీయు, త్వరపడి ఎట్టి చర్యలకు దిగవలదనియు పనివారలకు చెప్పిరి.

ఉద్యోగుల మార్పులు

రామ్నాడు జిల్లాకలెక్టరు శ్రీ వి వేకానందమూర్తిని, అనంతపురం జిల్లాకు మార్చిరి. అనంతపురం కలెక్టరు శ్రీ బంగారా శేలవుపై పోవుచున్నారు. సేలం కలెక్టరు శ్రీ పి. వి. సుబ్బారావు సెప్టెంబర్ 15నుంచి 3 నెలల శేలవుపై వెళ్ళుచున్నారు.

రాష్ట్ర ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వెంకటాచలపతి ఉద్యోగ కాలమును రెండేండ్లు పెంచిరి.

భారతదేశముపై సోవియట్ పత్రికల నిందలు

విజయలక్ష్మి పండిట్ ప్రతివిమర్శల గురించి శాసనసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: హెచ్. వి. కామత్: సోవియెట్ పత్రికలలో భారత వైదేశిక ఆంతరంగిక వైఖరులపై ప్రకటింపబడిన విమర్శనలవలన భారత ప్రభుత్వము ఆందోళన చెందుచున్నట్లు, రష్యాలోని భారత రాయబారిని ఒక అమెరికన్ వార్తా సంస్థ విలేఖరికి చెప్పినమాట నిజమేనా? నిజమైతే, ఇది భారత ప్రభుత్వమతో ఆలోచించి చేసిన పనేనా?

పండిట్ నెహ్రూ: తప్పకుండానే. భారత ప్రభుత్వము ఆందోళన చెందిన మాట నిజమే.

కామత్: విదేశీయ వార్తాసంస్థద్వారా ఆక్షేపణలను తెలుపు రాజనీతి ప్రకారం సమర్థనీయమేనా?

ప్రధాని: అది చాలా మామూలు ప్రకటన. దానిలో రాజనీతికి విరుద్ధముగా ఏమీ లేదు. దానికోసం గౌరవనీయసభ్యుడు ఇంత గొడవపడటం దేనికో అర్థం కావటం లేదు.

తిరుమలరావుప్రశ్న: మాస్కో ప్రభుత్వ ఆమోదంతో మాస్కో పత్రికలు భారత ప్రభుత్వం మీద ముఖ్యంగా భారత ప్రధానిమీద మాటిమాటికి చేస్తున్న విమర్శలను మాస్కోలోని రాయబారిణి ప్రభుత్వమునకు తెలియపరుస్తున్నదా?

స్పీకరు: ఇది ప్రశ్నకు సంబంధం లేని దూరవిషయం.

కామత్: ఐక్యరాజ్య సమితికి ప్రతినిధిగా వెళ్లే నవనగర్ జాంసాహెబ్ ఎవరికి ప్రతినిధి? సజీవ భారతమునకా? నిర్జీవ భారతదేశమునకా?

ప్రధాని: భారత విదేశాంగశాఖకు ప్రతినిధి (నవ్వు.)

కామత్: ఇండియా వంటి బిదదేశం విదేశములకు పంపించే రాయబారవర్గముల మీద ఎక్కువ ఖర్చు చేయకూడదని గాంధీజీ తన మృతికి కొద్దిరోజుల క్రిందట అన్నమాట నిజము కాదా?

స్పీకరు: ఈ ప్రశ్నను త్రోసివేసెను.

కామత్: మన ప్రతినిధివర్గ సభ్యుల పేర్లు శాసనసభకు ఎందుకు తెలియజేయబడలేదు?

ప్రధాని: దానితో ప్రభుత్వమున కేమీ సంబంధము లేదు. దానిని నిర్ణయం చేయవలసినది సభవారు, స్పీకరు. ప్రతినిధివర్గమును ప్రభుత్వము నియమించలేదు. దానిని నియమించు అధికారరీత్యా తెలుసుకోలేదు కూడా.

స్పీకరు: ప్రధాని చెప్పినదే నిజము.

పాకిస్థాన్‌లో ముస్లిమేతరులు

డా॥ రఘువీర ప్రశ్నకు జవాబుగా రక్షణశాఖామంత్రి మోహమ్మద్ అలీ పాకిస్థానా, తూర్పుబెంగాల్‌లో దిగబడిన హిందువులు, సిఖ్కులు సుమారుగా 1,10,000 వుండురని, పశ్చిమ పంజాబులో 27,000; సరిహద్దురాష్ట్రంలో 5,000; సింధులో 2,88,000; బెలూచిస్థాన్‌లో 75,000; బహవల్పూర్ సంస్థానంలో 14,000 వుండురని ప్రకటించెను.

కామత్: విదేశములకు ప్రతినిధులుగా వెళ్ళు మనవారికి, దుస్తుల విషయంలో ప్రభుత్వమేదైనా ఏకత్వమును నిబంధన చేసినదా?

ప్రధాని: మన ప్రతినిధులకు దుస్తుల ఏకత్వము నేమీ నిబంధించలేదుగాని మన ప్రభుత్వ రాయబారులుమాత్రం షేర్వానీ, పైజామాలు ధరించవలెనని నియమించబడినది. కనుక మన రాజకీయ రాయబారులు ఆ దుస్తులను ధరింతురు. కాని మన ప్రతినిధివర్గసభ్యులు వారిష్టమువచ్చిన దుస్తులను ధరింపవచ్చును. అయితే అది సభ్యతాభంగము కాకుండ వుండవలెను. (నవ్వు.)

కామత్: మన ప్రతినిధులు బ్రాందీ వగైరా త్రాగకుండా ప్రభుత్వం నిషేధించినదా?

ప్రధాని: అధికారరీత్యా ఇవ్వబడే విందులలో మనవారు మద్యం త్రాగకూడదని నిషేధింపబడినది కాని వారు మామూలుగా దైనిక జీవితంలో త్రాగరాదనే నిబంధన ఏమీ లేదు.

అనంతపురంజిల్లా ఫిర్కా అభివృద్ధిసంఘ సమావేశం

హిందూపురం, ఆగస్టు 27: అనంతపురముజిల్లా ఫిర్కా అభివృద్ధిసంఘ సమావేశము మొన్న హిందూపురము తాలూకా ఫీసులో ఆర్. డి. ఒ. గారి అధ్యక్షతను జరిగెను. ఫిర్కా డెవలప్ మెంటుఆఫీసరుగారు కార్యదర్శి నివేదికను చదివిరి. ప్రభుత్వమువారు మంజూరుచేసిన లక్షరూపాయలగ్రాంటు ఫిర్కాగ్రామములలో 20 మంచినీళ్ల బావులు. 8 రోడ్ల నిర్మాణము యొక్క పురోభివృద్ధినీ వివరించి ఫిర్కాలో గంధాలయాలు, పశునందిరములు, ఉచిత విద్యార్థి వసతిగృహములు, స్థాపించబడినవనియు, 30 మైళ్లరోడు వేయబడినదనియు, ఫిర్కాలో గ్రామపారిశుద్ధ్యకార్యక్రమమునుకూడ వివరించిరి. తరువాతకమిటీవారు ఫిర్కాలో రెండు ఆరోగ్య కేంద్రములు, రెండు వైద్యకేంద్రాలు స్థాపించుటకును, ఫిర్కాలోని పాఠశాలకు వృత్తి విద్య పరికరములు, సరఫరా చేయుటకును సుమారుగ 60 వేల రూపాయల ప్రణాళికను ఆమోదించుచు ప్రభుత్వమునకు నివేదించుటకు తీర్మానించిరి. ఫిర్కాలో మాదిరి గ్రామములుగా చేయారు, పల్లపల్లె మానేపల్లె, గట్లూరు గ్రామాలను నిర్ణయించిరి.

నెల్లూరుజిల్లా శిల్ప పారిశ్రామిక సంఘ సమావేశం

నెల్లూరు, ఆగస్టు 31: ఈ జిల్లా శిల్ప పారిశ్రామికసంఘ సమావేశం శ్రీ బి. హనుమంతరావుగారి అధ్యక్షతను నిన్న కావలిలో జరిగెను. నూతన రాజ్యాంగ చట్టప్రకారం వయోజన ఓటింగు పద్ధతి అమలులోకి రానున్నది. కాబట్టి శిల్ప పారిశ్రామికులందరు విరివిగా ఓటర్లుగా చేరవలెను. జిల్లా అంతటా ప్రచారం చేయుటకు ఒక ఉపసంఘమును నియమించిరి. జిల్లాబోర్డులలో శిల్ప పారిశ్రామికులకు ప్రాతినిధ్య మివ్వవలెను. చేతిపనుల విద్యాలయములలో శిల్ప పారిశ్రామికులను నియమించవలెను. అని తీర్మానించిరి.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

శీకాయ, టీ సప్లయిచేయుట

ఎం. & ఎస్. ఎం. రైల్వే గ్రేయిట్ పాపులకు శీకాయ, టీ సప్లయి చేయుటకు దిగువ విధముగా సూపర్ స్క్రైబ్ చేసిన, సీల్డుకవర్లలో విడివిడిగా టెండర్లు కోరబడుచున్నవి. అని 16-9-48 తేది సాయంత్రము 3 గంటలవరకు మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే డిప్యూటి జనరల్ మేనేజరు (జి. ఎస్.) గారిచే తీసుకొనబడును.

శీకాయ-"GS/252/OR. Tender for Soapnut."

టీ-"GS/52/OR. Tender for Tea."

టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. మద్రాసు, పార్కుటౌనులోని యీ రైల్వే పే-మాస్టరు అందు క్యాషియరు వారికి రు 1/- చెల్లించి, సదరు అఫీషియల్ రశీదును, యీ ఆఫీసులో నూపి, టెండరు ఫారమును పొందవచ్చును.

Dy. General Manager (G. S.)
8-9-48 MADRAS.

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయ నక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా పెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0, మధ్యరకమై యుండిన రూ 3-8-0, పూర్తిగా యుండిన రూ 5-5-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Dinraksh Aushadhalaya,
No. 214 P. o. Rajdhanavar (Hazaribagh)



భారత దేశపు ప్రత్తి పన్నెండవ శతాబ్దంలోనే అంతర్జాతీయ విఖ్యాతి పొందింది.

నేడు ప్రపంచమంతటా బట్టల మిల్లులలో ఉపయోగిస్తున్న రోలర్‌జిన్ యొక్క మూలసూత్రాలు ప్రాచీన భారత దేశంలో నల్ల గింజల ముదిప్రత్తినుండి గింజలు విడదీసేందుకు ఉపయోగిస్తూ ఉండిన చుర్గా జిన్‌లో ఇమిడి వున్నవి. ఇందులోనేకాదు, వస్త్ర పరిశ్రమ యొక్క అన్నిశాఖల లోను ప్రాచీన భారతదేశం తక్కిన ప్రపంచంకన్న ఎంత ముందుండేదంటే, భారత దేశపు ప్రత్తి గుడ్డల దిగుమతులు యూరపు, ఆఫ్రికా వంటి దూర దేశాలలో ఎన్నడో పన్నెండవ శతాబ్దంలోనే కనుగొనబడినది.

1886 వ సంవత్సరమున స్థాపించిన కాలికో మిల్లులు భారత దేశంలో యే ఇతర బట్టల మిల్లులకన్నా కూడా పెద్దవి. ఇవి జాబితి మిల్లులలో కలిసి దినమునకు 1,75,000 గజాల కన్న ఎక్కువ గుడ్డ ఉత్పత్తి చేస్తవి. నేడు బట్టల కొరతను ఎదుర్కొనేందుకు దేశంలో జరుగుచున్న యత్నాలన్నిటికీ ఈ మిల్లులు తమ సమస్తావకాశాలనూ వినియోగించి అపూర్వంగా తోడ్పడుతున్నవి.

రీరెలు - పోపతులు - మల్లులు - అద్దకపు గుడ్డలు - దోమతెర గుడ్డలు - అల్లిక దారములు — అలంకరణపు గుడ్డలు. వగైరా.

కాలికో మిల్లులు

నాణ్యతలో అభివృద్ధికై నేత వేస్తున్నవి.

SHILPI
మానేజింగ్ ఏజంట్లు
కరంచంద్ ప్రేంచంద్ లిమిటెడ్
CA. 4 Telugu
పోస్టుబాక్సు 28, అహ్మదాబాదు.